Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered
with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
రాజమండ్రి, కొవ్వూరు, చాగల్లు, నిడదవోలు, దేవరపల్లి మండలాలకు విలేకరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 9100986584, 9553574250

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 172 విశాఖపట్నం, 19 ఏప్రిల్ 2025 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



## ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ

- భగవద్గీత, భరత ముని నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు
- స్వాగతించిన పవన్ కల్యాణ్
- భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని వెల్లడి
- మన ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధృవీకరణ అవసరం లేదని వివరణ

**అమరావతి :** భారతదేశపు అమూల్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గౌరవం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రశంసలు తెలిపారు. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రాని చోటు దక్కడాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతి గొప్పదనాన్ని, సనాతన ధర్మం ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని, దేశ సంస్కృతే దాని అసలు సిసలు ఆత్మ వంటిదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శ్రీమద్ భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనల నుంచి భరతముని నాట్యశాస్త్రం వరకు మన నాగరికత ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధ్రువీకరణ అవసరం లేనప్పటికీ, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల గుర్తింపు మన సమిష్టి విశ్వాసాన్ని, నమ్మకాలను మరింత బలోపేతం చేయడానికి ...(మిగతా 2లో)

## భగవద్గీత,నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

**యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు**

**కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్**

**భారతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ :** భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు.. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించు కున్నాయని కేంద్రమంత్రి తన ...(మిగతా 2లో)

## పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**ఘన చరిత్ర కలిగిన కేజీహెచ్‌లో ఎలక్ట్రికల్ మరియు ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలి**

**ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం**

**సాంఘిక సంక్షేమ శాఖ మరియు విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్ :** పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు తగ్గట్టుగా వైద్యాధికారులు పనిచేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు మరియు విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ ...(మిగతా 2లో)



## మత విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్ : నిమ్మల

**పాలకొల్లు, విశాఖ సమాచారమ్ :** మరోసారి అధికారం కోసం జగన్ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాద ఘటనపై దుష్ప్రచారం చేసి.. మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని అన్నారు. వక్ఫ్ బిల్లుపై వైకాపా ద్వంద్వ వైఖరి దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిందని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు




నియోజకవర్గంలో శుక్రవారం మంత్రి నిమ్మల పర్యటించారు. పోడూరులో రూ.2.62 కోట్లతో పంటకాల్వల వద్ద రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ చరిత్రలో ఓటింగ్ అయ్యాక విప్ జారీ చేసిన ఘనత జగన్‌దే. నాస్తికుడిని తితిదే ఛైర్మన్‌గా నియమించడం జగన్ చేసిన తప్పు. ఆయనకు చెందిన రూ.800 కోట్ల విలువైన షేర్లను ఈడీ సీజ్ చేసింది. దేశంలోని విచారణ సంస్థలన్నీ ఆయన్ని వేలెత్తి చూపుతున్నాయని పేర్కొన్నారు.



## టీడీపీ కార్యాలయానికి వినతులతో పోటెత్తిన అర్జీదారులు

**అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన హెూంమంత్రి అనిత, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాద్**



**అమరావతి :** తన భర్త చనిపోయాక తన అత్తమామలు, మరదలు తాము కెనడాకు వెళు త్నామని.. వచ్చాక ఆస్తి ఇస్తామని చెప్పి తనను ఒట్టి చేతులతో పుట్టింటికి పంపి తనకు ఆస్తిని ఇవ్వకుండా వారు మోసం చేశారని.. గుంటూరు జిల్లా చేబ్రోలుకు చెందిన ముద్రబోయిన వెంకటేశ్వరమ్మ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో హెూంమంత్రి వంగలపూడి అనిత, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ లకు అర్జీ ఇచ్చి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్జీలు స్వీకరించిన నేతలు విచారించి న్యాయం జరిగేలా చూస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. ...(మిగతా 2లో)



## టిడిపి కార్యకర్తలకు దిశా దశ నిర్దేశించిన విశాఖ ఎంపీ శ్రీ భరత్

**విశాఖ, విశాఖ సమాచారమ్ :** టిడిపి సంస్థ గత ఎన్నికలలో భాగంగా శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి పార్టీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు కార్యకర్తలు కృషి చేయాలని చెప్పారు. ప్రతి వార్డులో కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక జరిగే విధంగా దోహదపడాలని చెప్పారు. మీ వార్డులలో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయం మేరకు కమిటీని ఎన్నుకోవాలని సూచించారు. ...(మిగతా 2లో)

## వైఎస్ జగన్‌కు కేసులో ఈడీ దూకుడు

**రూ.800 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్**

**ఎంపిగా క్విడ్‌ప్రోకు పాల్పడినట్లు ఆరోపణలు**



**న్యూఢిల్లీ :** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఈడీ బిగ్ షాక్ ఇచ్చింది. జగన్‌కు సంబంధించిన దాదాపు రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. 14 ఏళ్లుగా కొనసాగుతున్న మనీలాండరింగ్ కేసులో రూ. 800 కోట్ల విలువైన భూములు, షేర్లను ఈడీ జప్తు చేసింది. 2009 - 2010 కాలంలో నమోదైన అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసులో ఈడీ చర్యలు తీసుకుంది. జగన్ మోహన్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో, ఆయన కంపెనీలకు లాభాలు కలిగించారని దానికి బదులుగా వ్యాపార సంస్థల నుంచి లాభాలు పొందారని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్, ...(మిగతా 2లో)

## మద్యం విక్రయాల్లో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు

**- అందుకు కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి**

**- లిక్కర్ స్కామ్ సిట్ విచారణలో విజయసాయిరెడ్డి**



**విజయవాడ :** గత జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం విక్రయాల్లో తాను ఎప్పుడు జోక్యం చేసుకోలేదని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. నాటి మద్యం విక్రయాల్లో కర్మ, కర్త, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారంపై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సిట్ విచారణకు విజయసాయిరెడ్డి హాజరయ్యారు. అనంతరం విజయసాయిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాజ్ కసిరెడ్డి మూడు కంపెనీలు ఏర్పాటు- చేసి.. కొత్త మద్యం బ్రాండ్‌లను తయారు చేసి విక్రయించిన సంగతి తనకు తెలియదన్నారు. అందులో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పాత్ర గురించి సైతం తనకు తెలియదని సిట్ అధికారులకు స్పష్టం చేశానన్నారు. ...(మిగతా 2లో)

## బెట్టింగ్ యాప్‌లపై త్వరలోనే నిషేధం

సమగ్ర చట్టం తెస్తామన్న మంత్రి నారా లోకేశ్

**అమరావతి :** బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామని మంత్రి లోకేష్ హెచ్చరించారు. బెట్టింగ్ యాప్‌లపై లోకేష్ స్పందించారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎక్స్‌లో పెట్టిన ఒక పోస్టుపై లోకేష్ తీవ్రంగా స్పందించారు. బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామన్న లోకేష్.. ఏపీలో బెట్టింపు యాప్‌ల నిషేదానికి సమగ్ర విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శంగా ఉండే విధానంగా ఉంటుందని చెప్పారు. న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.






## పవన్.. 'సనాతన ధర్మం అంటే కాషాయ దుస్తులు ధరించడం కాదు'

**పల్నాడు జిల్లా, విశాఖ సమాచారమ్ :** తిరుమల లడ్డు వ్యవహారంలో కట్టుకథ అల్లి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై నెట్టే ప్రయత్నించారు. ఇదే అంశంలో సాక్షాత్తూ సుప్రీంకోర్టు అక్షింతలు వేసిన కూటమి ప్రభుత్వానికి ఇంకా బుద్ధి రాలేదని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ...(మిగతా 2లో)

## విద్యార్థుల వీసాల రద్దులో 50 శాతం భారతీయులే

**ఆందోళన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ**

**అమెరికా దృష్టికి తీసుకెళ్లాలన్న జైరామ్ రమేశ్**

**న్యూఢిల్లీ :** అమెరికాలోని విదేశీ విద్యార్థుల వీసాలను ట్రంప్ యంత్రాంగం పెద్ద మొత్తంలో రద్దు చేస్తున్న క్రమంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అమెరికా ప్రభుత్వం రద్దు చేసిన వీసాల్లో 50 శాతం భారతీయ విద్యార్థులవేనని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ అమెరికా దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 327 వీసా రద్దు కేసులు తమకు అందినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ తాజాగా ప్రకటన జారీ చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తంచేసింది. అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్‌కు అందిన నివేదికల ప్రకారం ...(మిగతా 2లో)

2nd pages(19).qxd 4/19/2025 9:40 AM Page 2



# వైఎస్ జగన్‌కు కేసులో ఈడీ దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

బెంగళూరు వంటి నగరాల్లో ఉన్న భూములు, కొన్ని కంపెనీలలో ఉన్న వాటాలను ఈడీ అటాచ్ చేసినట్టు సమాచారం. ఈ ఆస్తులు జగన్ రెడ్డి వ్యక్తిగతం కంటే ఎక్కువగా ఆయన కుటుంబం, సంబంధిత కంపెనీలు, సహచరుల పేరిట ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో సీబీఐ కూడా విచారణ కొనసాగిస్తోంది. అనేక అవినీతి కేసులో జగన్ ఏ1గా ఉన్నారు. ఆయనపై దాదాపు 14 కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులకు సంబంధించి గతంలో జైలులో దాదాపు 16 నెలల పాటు శిక్ష అనుభవించారు. ఇప్పుడు తాజాగా ఆ కేసులకు సంబంధించి ఈడీ దూకుడు పెంచింది. జగన్‌కు సంబంధించి ప్రస్తుతం రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. 2009-2010- 2011 మూడు సంవత్సరాల్లో నమోదైన సీబీఐ కేసులను ఆధారంగా చేసుకుని దాదాపు 12 సంవత్సరాలుగా ఈడీ కూడా దర్యాప్తు కొనసాగిస్తోంది. జగన్ కంపెనీలు, బినామీలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారనే అభియోగాలను సీబీఐ గతంలో మోపింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఈడీ అధికారులు ఈసీఐఆర్ నమోదు చేసి విచారణ కొనసాగించారు. 14 ఏళ్ల తర్వాత రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది.

పునీత్ దాల్మియా కంపెనీకి చెందిన రూ.793 కోట్లు- జప్తు చేసినట్లు- ఈడీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. గతంలో కడప జిల్లాలో అక్రమంగా సున్నపురాయి గనులను పునీత్ దాల్మియా కంపెనీకి కట్టబెట్టడం, వారికి లాభాలు చేకూరడంతో ఆ కంపెనీ నుంచి డబ్బులు తీసుకున్నారనే విషయాన్ని సీబీఐతో పాటు- ఈడీ కూడా విచారణలో వెల్లడించింది. భారతీ సిమెంట్స్ క్విడ్ ప్రోకోకు పాల్పడిందంటూ గతంలో సీబీఐ తన చార్జ్‌షీట్‌లో స్పష్టం చేసింది. ఈడీ అధికారులు కూడా అదే అంశాన్ని స్పష్టం చేశారు. బినామీల పేరుపై ఉన్న ఆస్తులు, క్విడ్ ప్రోకు పాల్పడ్డాక లబ్ది పొందిన కంపెనీలకు చెందిన ఆస్తులను కూడా ఈడీ

జప్తు చేసింది. కడప జిల్లాలో ఉన్న సున్నపురాయి గనులను దాల్మియా సిమెంట్స్‌కు కట్టబెట్టడం, వారికి లబ్ది చేకూర్చే విధంగా అప్పటి ఎంపీ జగన్ వ్యవహరించారని ప్రస్తుతం ఈడీ అధికారులు విచారణలో వెల్లడించారు. 2011లో కేసు నమోదు చేసిన సీబీఐ 2013లో చార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఛార్జ్‌షీట్‌లో ఎన్నో ముఖ్యవిషయాలను ప్రస్తావించింది సీబీఐ. భారతీ సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్స్ పెట్టుబడి పెట్టుందని సీబీఐ విచారణలో వెల్లడించింది.

# విద్యార్థుల వీసాల రద్దులో 50 శాతం భారతీయులే

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం రద్దు చేసిన 327 వీసాల్లో 50శాతం భారతీయులు ఉన్నారని.. అయితే వారి వీసా రద్దుకు సరైన కారణాలు పేర్కొనలేదని జైరాం రమేశ్ పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. నివేదిక ప్రకారం.. వీసాలు రద్దు చేసిన విద్యార్థుల్లో 50శాతం మంది భారత్‌కు చెందినవారు కాగా 14శాతం మంది చైనా దేశీయులు. తర్వాతి స్థానాల్లో దక్షిణ కొరియా, నేపాల్, బంగ్లాదేశ్ విద్యార్థులు ఉన్నారు. దీనిపై ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ మాట్లాడుతూ.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంతర్జాతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొంది. ఈవిషయంపై భారత విదేశాంగ శాఖ నుంచి ఎటు-వంటి స్పందన లేదు. చట్టబద్ధమైన పత్రాలు లేని విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. తాజాగా ట్రంప్ యంత్రాంగం పలు యూనివర్సిటీలలోని విద్యార్థుల వీసాలను రద్దు చేసింది. విదేశాంగ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విదేశీ విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అకస్మాత్తుగా వీసాలు రద్దు చేయడంతో చదువులు కొనసాగించలేకపోతున్నామని.. తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కాగా నిరసన కార్యక్రమాలలో పాల్గొనని వారి వీసాలు కూడా రద్దయినట్లు- కళాశాలలు పేర్కొంటున్నాయి. వీసాల రద్దుకు అధికారులు సరైన కారణాలు కూడా తెలియ జేయట్లేదని విద్యార్థులు వాపోయారు.

# పవన్.. 'సనాతన ధర్మం అంటే కాషాయ దుస్తులు ధరించడం కాదు'

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల గోశాలలో కూటమి ప్రభుత్వం చేస్తున్న రాజకీయంపై కాసు మహేష్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'తిరుపతిలో గోవులు చనిపోవడం బాధాకరం. గోవులు చల్లగా ఉంటేనే ఈ విశ్వం చల్లగా ఉంటుంది. గోవులు చనిపోతున్నాయని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చెప్పేంతవరకు విషయం బయటికి రాలేదు. టీటీడీ ఈవో,ఛైర్మన్ గోవులు చనిపోతున్నాయని చెప్తుంటే చంద్రబాబు నాయుడు, లోకేష్ మాత్రం గోవులు చనిపోవటం లేదని చెబుతున్నారు. తొమ్మిది పది నెలల నుంచి నెలకు 10 నుంచి 15 గోవులు చనిపోతుంటే అధికారులు ఏం చేస్తున్నారు? గోవుల మరణాలపై చర్చకి సిద్ధమని తెలుగుదేశం నాయకులు చెబుతున్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి చర్చకు వెళ్తుంటే పోలీసులతో అడ్డుకున్నారు. చర్చ పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కూటమి ప్రభుత్వం రాజకీయం కోసం వాడుకుంటుంది. పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అని హడావిడి చేశాడు. సనాతన ధర్మం అంటే కాషాయం బట్టలు వేసుకొని తిరగటం కాదు. ధర్మాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. గతంలో లడ్డు వ్యవహారంలో కట్టు కథ అల్లి రాజకీయం చేసి వైఎస్ జగన్ మీద వేసే ప్రయత్నించారు. సుప్రీంకోర్టు అక్షింతలు వేసిన ప్రభుత్వానికి ఇంకా బుద్ధి రాలేదు. ప్రభుత్వం రాజకీయాలు పక్కనపెట్టి గోవులు ఎందుకు చనిపోతున్నాయో కారణాలు కనుక్కోండి గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడిపోతున్నారు. చంద్రబాబు నాయుడు ప్రతి రైతుకు 20 వేలుఇస్తానని ప్రకటించారు. ఇప్పటికి 40 వేలు రైతులకి బకాయి ఉన్నారు. చంద్రబాబు రైతులకు ఇస్తానన్న డబ్బులు చెల్లిస్తే వారికి ఎంతో కొంత ఉపయోగపడతాయి'అని సూచించారు.

# యోగా టీచర్ల ఉద్యోగాల పేరుతో రూ.40 కోట్లు స్వాహా

**నమ్మించి రాష్ట్ర వ్యాప్తంగా 1,700 మంది నిరుద్యోగులను బుద్ధ యోగా ఫౌండేషన్ నిర్వాహకుడు రూ.40 కోట్లు స్వాహా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి**

**ఎస్పీ సతీష్ కుమార్‌కు ఫిర్యాదు అందిస్తున్న వలి, బాధితురాలు సునీత**

**గుంటూరు** : ప్రభుత్వ పాఠశాలల్లో యోగా టీచర్లుగా ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి రాష్ట్ర వ్యాప్తంగా 1,700 మంది నిరుద్యోగులను బుద్ధ యోగా ఫౌండేషన్ నిర్వాహకుడు రూ.40 కోట్లు స్వాహా చేశాడని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి ఆరోపించారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో గురువారం బాధిత యోగా టీచర్లతో కలిసి గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎస్పీ సతీష్‌కుమార్‌ను కలిసి ఫౌండేషన్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్పీ ప్రత్యేక విచారణకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి మాట్లాడుతూ 2022లో గుంటూరు బ్రాడీపేటలో సయ్యద్‌వలి బుద్ధ యోగా ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో యోగా టీచర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని, నెలకు రూ.34 వేల జీతం వస్తుందని నిరుద్యోగులను నమ్మించి ఒక్కో ఉద్యోగానికి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు తీసుకున్నాడని పేర్కొన్నారు. పొరుగు సేవల (ఉచిత) ద్వారా ప్రభుత్వం నియమించిందని నకిలీ నియామకపత్రాలు సృష్టించి కొన్ని పాఠశాలల్లో చేర్పించాడని తెలిపారు. తొలుత కొంత మందికి ఆయనే నెలకు రూ. 25 వేలు, మరి కొంత మందికి రూ.17 వేలు చొప్పున జీతాలు ఇచ్చి నమ్మించి రూ.కోట్లు వసూలు చేసుకొని ఆ తర్వాత నుంచి ఎవరికీ జీతాలు ఇవ్వలేదని, అదేమని అడిగితే ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలేదని సమాధానం చెప్పేవాడని, ఎవరైనా గట్టిగా అడిగితే బెదిరించేవాడని పేర్కొన్నారు. నిరసనలో బాధిత యోగా టీచర్లు మస్తాన్‌రావు, సుభాని, సునీత, సంతోష్, అరుణ, విమల, బాజ్జి, రెహ్మాన్, అల్లాభక్షు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ దాడుల్లో పిల్లలు సహా 17 మంది మృతి

**గాజా** : గాజాపై ఇజ్రాయిల్ అమానుష దాడులు కొనసాగుతున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున గాజాపై జరిపిన వైమానిక దాడుల్లో పిల్లలు సహా సుమారు 17 మంది మరణించారు. జబాలియా పట్టణంలోని శరణార్థి శిబిరంలో 10 మంది మరణించారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. వారిలో ఎనిమిది మంది ఒకే కుటుంబానికి చెందినవారని, మృతదేహాలను స్వాధీనం చేసుకున్న ఇండోనేషియా ఆస్పత్రి తెలిపింది. దక్షిణ నగరమైన ఖాన్ యూనిస్‌లో ఏడుగురు మరణించారని, వారిలో ఒక గర్భిణీ కూడా ఉందని ఆ వర్గాలు తెలిపాయి. జెరూసలెంలో పర్యటించిన ఇజ్రాయిల్ నూతన అమెరికా రాయబారి ఇజ్రాయిల్ నూతన అమెరికా రాయబారి మైక్ హకబీ శుక్రవారం మొదటి సారి బహిరంగంగా కనిపించారు. జెరూసలెం



పాత నగరంలోని అత్యంత పవిత్రమైన యూదు ప్రార్థన స్థలం వెస్ట్రన్ వాల్‌ను సందర్శించారు. ప్రార్థనా మందిరం గోడలో ఒక కాగితాన్ని ఉంచారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ చేతితో రాశారని అన్నారు. జెరూసలెం శాంతి కోసం ప్రార్థించాలని ట్రంప్ కోరారని హకబీ తెలిపారు. హమాస్ ఆధీనంలో ఉన్న మిగిలిన బందీలను తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని హకబీ మీడియాకు వివరించారు. కాల్పుల విరమణ కోసం అమెరికా సహా అంతర్జాతీయ మధ్యవర్తులు తిరిగి యత్నిస్తున్నారు.

# భగవద్గీత,నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

పోస్ట్‌లో వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# టిడిపి కార్యకర్తలకు దిశా దశ నిర్దేశించిన విశాఖ ఎంపీ శ్రీ భరత్

(మొదటి పేజీ తరువాయి)

మీ వార్డు కమిటీ ఎన్నిక ఏకాభిప్రాయంతో సాధ్యం కాకపోతే జిల్లా అధ్యక్షులు బాబ్జి దృష్టికి తీసుకురావాలని అన్నారు. శాసనమండలి మాజీ సభ్యులు దువ్వారపు రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం నాయకులు భరత్ కార్పొరేటర్ హనోక్, మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాల నాయుడు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# టీడీపీ కార్యాలయానికి వినతులతో పోటెత్తిన అర్జీదారులు

(మొదటి పేజీ తరువాయి)

అధికార్లతో ఫోన్లలో మాట్లాడి సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం కోనంగిపల్లి గ్రామానికి చెందిన పేసం మధు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ పార్టీకి చెందిన పి. రామిరెడ్డి అనే వ్యక్తి పచ్చికాపల్లంగ్రామంలో ప్రభుత్వ పోరంబోకు భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా.. పక్కనే తన తల్లిగారి పేరుమీద ఉన్న పట్టా భూమిని కూడా కబ్జా చేసేందుకు యత్నిస్తున్నాడని.. అతనిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా బుచ్చి రెడ్డిపాళెం గ్రామానికి చెందిన షేక్ మునీర్ బాషా గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గ్రామంలోని ఖాజీనగర్ కాలనీ నందు గల %ఎజూబజూ% ఉర్థు ప్రైమరీ స్కూల్ నందు 8వ తరగతి వరకు కలదని ఇందులో 9,10వ తరగతి విద్యార్థులు కూడా చదువుకునేలా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మొర్సుమిల్లి గ్రామానికి చెందిన బోజర్ల వెంకట కోటేశ్వరరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని హిందూ స్మశానవాటికను, అలాగే చిన్నచెరువును కబ్జాదారులు ఆక్రమించుకున్నారని.. వాటిని కబ్జా నుండి విడిపించాలని కోరాడు. గుంటూరు జిల్లా తెనాలి మండలం సుల్తానాబాద్ గ్రామానికి చెందిన పావులూరి లక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పూర్వం నుండి వెళ్తున్న దారిగుండా తమ భూమిలోకి వెళ్లకుండా నూతక్ల విష్ణువర్ధన్ రావు అడ్డుకుంటున్నాడని.. దాంతో గత నాలుగు సంవత్సరాలుగా తమ పొలం బీడుగా ఉంచుకోవాల్సి వస్తుందని.. దయ చేసి అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. నెల్లూరుకు చెందిన సవేంద్ర బాబు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తాము మెగా(మెయిల్) కంపెనీ తరఫున సబ్ కాంట్రాక్ట్ చేశామని.. దానికి సంబందించిన బిల్లు రూ. 19,37000 ఆరు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని దాంతో అప్పుల పాలై ఇంటి పోషణ కూడా కష్టంగా మారిందని.. దయ చేసి తనకు కంపెనీ నుండి డబ్బులు వచ్చేలా సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. విజయనగరం జిల్లా డెంకాడ మండలానికి చెందిన ఆదినారాయణ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన పేరుమీద ఉన్న పొలాన్ని పైడమ్మ అనే మహిళ పేరుపైకి మార్చారని.. దాన్ని ఆమె అమ్మి అక్రమ రిజిస్ట్రేష్ చేశారని.. దాన్ని రద్దు చేసి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన పి. లక్ష్మీదేవమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు చెందిన భూమిని మరోకరు ఆక్రమించుకొని నాగిరెడ్డి అనే వ్యక్తికి అక్రమంగా అమ్మారని.. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# మద్యం విక్రయాల్లో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు

(మొదటి పేజీ తరువాయి)

వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. సిట్ బృందం దాదాపు 3 గంటల పాటు ఆయన్ని విచారించింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..మద్యం అమ్మకాల విషయంలో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశాను. అన్ని ప్రశ్నలకూ రాజ్ కసిరెడ్డే సరైన జవాబులు చెప్తాడని చెప్పా. మొత్తం నాలుగు ప్రశ్నలు అడిగారు. నా సమాధానాలతో తృప్తి చెందారని భావిస్తున్నా. మరోసారి పిలిచినా వస్తానని సిట్ అధికారులకు చెప్పాను. రాజ్ కసిరెడ్డిని ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయి. జగన్ పక్కనున్న కోటరీ నాపై లేనిపోనివి చెప్పి ఆయన మనసు మార్చింది. కోటరీ వేధింపులు తాళలేక అనేక ఇబ్బందులు పడ్డా. నా నెంబర్-2 స్థానం రెండువేల స్థానానికి పడిపోయింది. గతంలో జరిగిన రెండు సమావేశాల గురించి సిట్ అధికారులు తనను ప్రశ్నించినట్లు తెలిపారు. ఆ రెండు సమావేశాల్లో ఏం చర్చించారని, ఎవరెవరు పాల్గొన్నారని సిట్ అధికారులు అడిగారన్నారు. మొదటి సమావేశం హైదరాబాద్‌లో జరిగిందని, విజయవాడలో జరిగిన రెండో సమావేశంలో లిక్కర్ పాలసీపై చర్చించామని సిట్ అధికారులకు చెప్పానన్నారు. ముడుపుల గురించి అడిగారు. నాకు తెలియదని చెప్పాను. రాజ్ కసిరెడ్డి వసూలు చేసిన డబ్బులు ఎవరికి వెళ్లాయో నాకు తెలియదు. ఎవరికైనా సిఫారసు చేశారా? అని అడిగారు. రెండు కంపెనీలకు సిఫారసు చేశానని చెప్పాను. ఒకరికి రూ.60 కోట్లు, మరొకరికి రూ.40 కోట్లు ఇచ్చారని చెప్పా. రుణం మాత్రమే ఇప్పించాను. నిధుల వినియోగం గురించి తెలియదని చెప్పాను. వ్యవసాయం చేసుకుంటానన్న వ్యక్తికి రాజకీయాలు ఎందుకని అంటు-న్నారు. నేను ఎప్పుడూ ఎంపీ కావాలని అడగలేదు. రాజకీయాల్లోకి మళ్లీ రావాలంటే ఇతరుల అనుమతి అవసరం లేదు. ప్రజలు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మళ్లీ రీ ఎంట్రీ- ఇస్తా. వారి న్యూస్ ఛానల్‌లో నాపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. మద్యం స్కామ్‌లో బిగ్‌బాస్ ఎవరో రాజ్ కసిరెడ్డిని అడగాలని విజయసాయిరెడ్డి అన్నారు.

# ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ

(మొదటి పేజీ తరువాయి)

దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిబద్ధత వల్లే భారత ఆధ్యాత్మిక, సాంస్కృతిక సారాంశానికి ప్రపంచ వేదికపై తగిన గౌరవం లభిస్తోందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. వారి నాయకత్వంలో భారతదేశపు గొప్పతనం అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. భారతీయ కీర్తి ప్రతిష్టలను, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భావి తరాలకు అందించేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి)

మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్సీ దువారపు రామారావు, లతో కలసి కేజీహెచ్ ను ఇన్ ఛార్జ్ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఓపి, హెల్ప్ డెస్క్ కౌంటర్లను మంత్రి పరిశీలించారు. అనంతరం క్యాజువాలిటీ, మందుల పంపిణీ విధానము, రోగులకు మందులు ఇచ్చే స్థలం, మత్తు పదార్థాల విమోచన కేంద్రం ( మానసిక వైద్య విభాగం), ఎండోక్రైనాలజీ, గైనకాలజీ విభాగం, భావనగర్ వార్డు, రాజేంద్రప్రసాద్ వార్డు, పిల్లల వార్డులను మంత్రి తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రి ఆవరణలో శానిటేషన్, సెక్యూరిటీ, రోగులతో పాటు సహాయంగా వచ్చే వారికి అందుతున్న అవసరాలను గురించి అడిగి తెలుసుకున్నారు.

**విశాఖ కెజీహెచ్ లో వైద్యులు, అధికారులతో ఇన్ ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సమావేశం**

కె జి హెచ్ లో అన్ని విభాగాలు పరిశీలించి రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్యం, ఇతర సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్న అనంతరం వైద్యులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి వార్డులో ఎలక్ట్రికల్ మరియు ఫైర్ సేఫ్టీ చాలా ముఖ్యమన్నారు. ఎమర్జెన్సీ మందులు మరియు ఇంజక్షన్స్ ఎల్లవేళలా రోగులకు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రతి వార్డులో డ్యూటీ డాక్టర్ల పేరుతోపాటు డ్యూటీ రోస్టర్ ఉంచాలన్నారు. వార్డులలో శానిటేషన్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, శానిటేషన్ మరియు సెక్యూరిటీ మరింత సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వార్డులలో రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గాలి వెలుతురు సక్రమంగా ఉండేలా చూడాలని మంత్రి తెలిపారు. ఓపి దగ్గర మహిళలకు ఫీడింగ్ రూమ్, చిల్డ్రన్స్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కేజీహెచ్ సూపరిండెండెంట్ ను ఆదేశించారు. ఆసుపత్రిలో బర్త్ సర్టిఫికెట్ మంజూరు తో పాటు శిశు ఆధార్ నమోదు వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. విశాఖ జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి వైద్యం కోసం నిరుపేదలు, ఆర్థిక స్తోమత లేని వారు వస్తారని, అటువంటి వారి నుంచి ఎవరైనా సిబ్బంది నగదు ఆశించినట్లయితే అటువంటి వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్యానికి అనుగుణంగా వైద్యులు, సిబ్బంది పనిచేయాలని తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ఆప్యాయంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఇన్చార్జి మంత్రి తెలిపారు. ఆస్పత్రిలో శిశు మార్పిడిలు జరగకూడదని, అటువంటి సంఘటనలు జరిగితే అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రి అంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన అదనపు భవనాలు నిర్మిస్తామని, అదేవిధంగా సిబ్బందిని నియమిస్తామన్నారు.

జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఆసుపత్రి సిబ్బంది, వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామని, ఆ సమావేశంలో వైద్యాధికారులు తెలియజేసిన



అవసరాలను గుర్తించి వాటిని తీరుస్తున్నామని మంత్రికి వివరించారు. అదేవిధంగా ఓపి టోకెన్ సిస్టం మరియు రోగులకు సంబంధించిన టెస్ట్ రిపోర్టులు ఓపి డాక్టర్ దగ్గరకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని, వార్డులలో గాలి వెలుతురు ఉండే విధంగా చర్యలు చేపడతామని మంత్రికి వివరించారు. ఆసుపత్రి యూనిట్ హెచ్ఓడీలు తమ యూనిట్ ని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కేజీహెచ్ లో వైద్యం కొరకు చుట్టుపక్కల జిల్లాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తున్నారని, అంతటి ప్రాముఖ్యత కలిగిన కేజీహెచ్ లో శానిటేషన్ నిర్వహణ పట్ల యూనిట్ హెచ్ఓడీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎటువంటి రోగం కైనా కేజీహెచ్ లో వైద్యం దొరుకుతుందనే ఆశతో రోగులలో వస్తారని, రోగులు రెండు చేతులు జోడించి సంతోషంతో నమస్కరించే విధంగా వైద్యులు వైద్యం చేయాలని కోరారు.

ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, కెజీహెచ్ సూపరిండెండెంట్ కె.శివానంద, ఏఎంసీ ప్రిన్సిపాల్ సంధ్యాదేవి, మాజీ ఎమ్మెల్సీ దువారపు రామారావు, కేజీహెచ్ అన్ని విభాగాల హెచ్ఓడీలు, అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నాటు సారా పులుసు ధ్వంసం

## చోడవరం ఎక్షైజ్ ఎస్సై శేఖరం



**కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):–** అనకాపల్లి జిల్లా, కే కోటపాడు మండలం శృంగవరం శివారు కొత్త భూమి గ్రామంలో శుక్రవారం ఉదయం నాటు సారా పులుసు డ్రమ్ములను సిబ్బందితో కలిసి ధ్వంసం చేశామని చోడవరం ఎక్సైజ్ ఎస్సై ఎం. శేఖరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించమన్నారు. ఈ దాడి సమయంలో 1200 లీటర్లు ఎఫ్ జె వాష్, అలాగే 10 లీటర్లు ఐ.డి మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. వాటిని అక్కడికక్కడే ధ్వంసం చేశామని, ఈ సంఘటన స్థలంలో అక్కడ ఉన్న ఆస్తి యజమానుల గురించి వీఆర్వో సహకారంతో విచారణ నిర్వహించమన్నారు. త్వరలోనే నిందితులను గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై శేఖరం తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పి. రాంబాబు ఎం. అప్పలనాయుడు, కే. రాము నాయుడు పాల్గొన్నారు.

# జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

## ఏపీ ఎస్సి పిసిఆర్ సభ్యులు సీతారాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు అనకాపల్లి జిల్లాలో ప్రతిభ కనబర్చిన 5-18 ఏళ్ళు( 31 జూలై,2025 లోపు)వయస్సు గల బాలల నుండి కేంద్ర ప్రభుత్వ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,జాతీయ ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ్ బాల్ పురస్కారాలను ప్రదానం చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపిఎస్సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం తెలిపారు,గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ,సాంకేతిక పరిజ్ఞానం, విద్య, ధైర్య సాహసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మొదలైన వాటిలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న భారత సంతతికి చెందిన ఆసక్తిగల గల బాలలు ఈ ఏడాది జులై 31 తేదీ లోపుగా ఈ వెబ్సైట్. http:/awards.gov.in ద్వారా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా పంపించాలని సూచించారు. కేంద్రం నియమించిన కమిటీ ద్వారా పరిశీలించి, ఎంపిక కాబడ్డ బాలలకు న్యూ ఢిల్లీలో 2026,జనవరిలో దేశ రాష్ట్రపతి చేతులు మీదుగా బహుమతితో పాటు,ప్రశంసా పత్రాన్ని,జ్ఞాపికను అందజేయనున్నారని చెప్పారు.మన రాష్ట్రంలో ప్రతిభగల ఆయా రంగాల బాలలను వెన్ను తట్టి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపీ ఎస్సీపిసిఆర్) రాష్ట్రంలోని వివిధ శాఖల ద్వారా వీటిపై విరివిగా అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు, సదస్సులు, నిర్వహించి ఆంధ్ర రాష్ట్ర బాలల ప్రతిభా, పాఠవాలు దేశ వ్యాప్తంగా ఇనుమడింపజేసేలా చర్యలు చేపట్టాలని తమ కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్టు సీతారాం తెలిపారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**మల్టీ పర్పస్ స్టాల్స్ కొరకు ఇ-వేలం**

వేలం/ క్యాటలాగ్ నెం.: CAT-MPS-25-01

1) లాటు నెం./ క్యాటగిరి: MPS-WAT-VSKP-MPS-6-25-1 (MPS-మల్టీపర్పస్ స్టాల్స్)

వివరణ: వాల్తేరు డివిజన్‌లో విశాఖపట్నం రైల్వే స్టేషన్ వద్ద PF నెం. 1 పైన ఓపెన్ క్యాటగిరికి కేటాయించిన జనరల్ మైనర్ యూనిట్-మల్టీపర్పస్ స్టాల్ సేవలు 5 సంవత్సరాల కాలంనకు ఏర్పాటు చేయుట.

2) లాటు నెం./ క్యాటగిరి: MPS-WAT-VSKP-MPS-7-25-1 (MPS-మల్టీపర్పస్ స్టాల్స్)

వివరణ: వాల్తేరు డివిజన్‌లో విశాఖపట్నం రైల్వే స్టేషన్ వద్ద PF నెం. 2 & 3 పైన ఓపెన్ క్యాటగిరికి కేటాయించిన జనరల్ మైనర్ యూనిట్-మల్టీపర్పస్ స్టాల్ సేవలు 5 సంవత్సరాల కాలంనకు ఏర్పాటు చేయుట.

3) లాటు నెం./ క్యాటగిరి: MPS-WAT-VSKP-MPS-8-25-1 (MPS-మల్టీపర్పస్ స్టాల్స్)

వివరణ: వాల్తేరు డివిజన్‌లో విశాఖపట్నం రైల్వే స్టేషన్ వద్ద ఓపెన్ క్యాటగిరి కొరకు కేటాయించిన జనరల్ మైనర్ యూనిట్-మల్టీపర్పస్ స్టాల్ సేవలు PF నెం. 1 పైన గేటు నెం. 1 దగ్గర కాంకోర్స్ ఏరియా 5 సంవత్సరాల కాలంనకు ఏర్పాటు చేయుట.

లాటు ప్రారంభ తేదీ & సమయం: 28.04.2025న 1100 గంటలు (అన్ని లాట్లు కొరకు).

లాటు ముగింపు తేదీ & సమయం: 28.04.2025న 1130 (లాటు నెం. 1 కొరకు) 1140 గంటలు (లాటు నెం. 2 కొరకు) & 1150 గంటలు (లాటు నెం. 3 కొరకు).

వేలం/ క్యాటలాగ్ నెం.: CAT-MPS-25-02

1) లాటు నెం./ క్యాటగిరి: MPS-WAT-VZM-MPS-10-25-1 (MPS-మల్టీపర్పస్ స్టాల్స్)

వివరణ: వాల్తేరు డివిజన్‌లో విశాఖపట్నం రైల్వే స్టేషన్ వద్ద PF నెం. 4 & 5 పైన ఓపెన్ క్యాటగిరికి కేటాయించిన జనరల్ మైనర్ యూనిట్-మల్టీపర్పస్ స్టాల్ సేవలు 5 సంవత్సరాల కాలంనకు ఏర్పాటు చేయుట.

2) లాటు నెం./ క్యాటగిరి: MPS-WAT-VZM-MPS-9-25-1 (MPS-మల్టీపర్పస్ స్టాల్స్)

వివరణ: వాల్తేరు డివిజన్‌లో విజయనగరం రైల్వే స్టేషన్ వద్ద PF నెం. 1 పైన ఓపెన్ క్యాటగిరికి కేటాయించిన జనరల్ మైనర్ యూనిట్-మల్టీపర్పస్ స్టాల్ సేవలు 5 సంవత్సరాల కాలంనకు ఏర్పాటు చేయుట.

లాటు ప్రారంభ తేదీ & సమయం: 29.04.2025న 1100 గంటలు (అన్ని లాట్లు కొరకు).

లాటు ముగింపు తేదీ & సమయం: 29.04.2025న 1130 (లాటు నెం. 1 కొరకు) 1140 గంటలు (లాటు నెం. 2 కొరకు).

యూనిట్ రేటు: వార్షిక లైసెన్సింగ్ ఫీజు, ట్రిప్పులు/రోజులు: 1826, కనీస పెంపుదల (%): 0.2%, లాటు స్టేటస్: డ్రాఫ్ట్ క్యాటలాగ్ నందు కొత్తది (అన్ని లాట్లు కొరకు).

పై ఇ-వేలం ప్రకటన పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్-II వాల్తేరు

PR-43/Q/25-26

# ఉపాధి కూలీ బకాయిలు చెల్లించాలని పోలేపల్లిలో కూలీల నిరసన



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):–** మండలంలోని పోలేపల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలు నిరసన చేపట్టారు. గత 13 వారాలుగా ఉపాధి హామీ కూలి పనులకు డబ్బులు రావడంలేదని గ్రామస్తులంతా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి ఎస్వి నాయుడు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సుమారు 55 కోట్ల రూపాయల ఉపాధి కూలీ బకాయిలు చెల్లించడం లేదని ఇలాగైతే ప్రజలు ఎలా బతుకుతారని ఉపాధి హామీ నిధులను పక్కదారి పట్టించి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం తగదని ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని ప్రజలకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ఏడు వారాల ఉపాధి హామీ కూలి బకాయిలు చెల్లించాలి : సిఐటియు



**అచ్చుతాపురం, (విశాఖ సమాచారమ్):–** మండలం లోని కొండకర్ల పంచాయతీ లో ఉపాధి హామీ కూలీలు పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని నరేంద్ర మోడీ పవన్ కల్యాణ్ బాబు పెండింగ్ లో ఉన్న బకాయిలు చేల్లించాలని,పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము మాట్లాడుతూ అచ్చుతాపురం మండలంలో ఉపాధి హామీ కూలీల వేతనాలు సుమారు కోటి రూపాయలు వరకు పెండింగ్ లో ఉందని జిల్లావ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 55 కోట్లు ఉపాధి హామీ భకాయిలు తక్షణమే చేల్లించాలని నెలల తరబడి బకాయిలు చెల్లింపులు చేయకపోతే కూలీలు ఎలా బ్రతకలంటు,అంటూ అగ్రహం వ్యక్తం చేశారు

ఈ సంవత్సరం కోత్త పనులుకు గాను 7 రూపాయలు పెంచి ఉపాధి కూలీలు పండగ చేసుకోమంటు ప్రభుత్వ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు,మండు టెండలో పని చేస్తున్న కూలీలకు కనీసం టెంట్ సౌకర్యం కూడా కల్పించలేని నిస్సహాయిత స్థితిలో ప్రభుత్వ ఉందన్నారు గతంలో తట్టా, గునపం ,పార, మంచినీళ్ళు , ట్రావిలింగ్, సమ్మర్ ఎలవెన్సులు ఇచ్చే వారని అవి పూర్తిగా కట్ చేసి 7 రూపాయలు పెంచి నట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. ఉపాధి హామి శాఖకు పవన్ కల్యాణ్ వంటి వ్యక్తులు మంత్రులు గా ఉండి కూలీలు కష్టాన్ని అర్దం చేసుకోక పోవడం విచారకరమన్నారు,ఉపాధి హామీ కి లక్ష కోట్లు ఉన్న బడ్జెట్ ను నరేంద్ర మోడీ ప్రభుత్వం దశలవారీగా 62 వేలు కోట్లు కు తగ్గించుకుంటూ వచ్చిందన్నారు.నిత్యవసర ధరలు వీపరీతంగా పెరిగి పోవడం కూలీలకు ఇచ్చే 307 రూపాయలు కూలీ ఎమూలకు సరిపోదన్నారు బకాయిలు నేటికీ చేల్లించక పోవడం కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు మేటిరియల్ చార్జీలు వీపరీతంగా పెంచేసి కూలీలు పోట్ట గోడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు రాష్ట్రంలో ఉపాధి కూలీలు కష్టం పైనే రాష్ట్రం అబివృద్ధి ఉందన్నారు కూలీలు పనులు చేస్తే కేంద్రం నుండి వచ్చే మేటిరియల్ చార్జిలతో సి సి రోడ్లు పంచాయతీ భవనాలు స్కూల్ ప్రహరీ గోడలు పసువులు సెద్దులు వంటి అనేక అబివృద్ది పనులు చేస్తున్నారని తెలిపారు

ఉపాధి కూలీలకు పనులు కల్పించడంలో మొదటి స్థానంలో అనకాపల్లి జిల్లా ఉందని జిల్లా కలెక్టర్ గారే స్వాయాన ప్రకటీంచారని మరి పనిచేసిన కూలీలకు కూడా బిల్లులు చేల్లింపులో మొదటి స్థానంలో ఉండాలి కాదా!అని ప్రశ్నించారు వెంటనే పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని బకాయిలు చేల్లింపులు చేయని ప్రభుత్వ పై ఎందుకు కేసులు పెట్టకూడదో సమాదానం చేప్పాలని డిమాండ్ చేసారు,ఈకార్యక్రమంలో అదికసంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు పై అక్రమ కేసులు కరెక్ట్ కాదు

## మాజీ ఎమ్మెల్యే గణేష్



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):–** నియోజకవర్గంలో వైసీపీ నాయకులు మీద పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేశ్ రూరల్ పోలీస్ స్టేషన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.గ్రామ దేవతల పండగల సందర్భంగా ఏర్పాటు చేసిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొంటే వారిపై అసభ్య ప్రవర్తన కారణంగా కేసులు పెట్టడం అన్యాయమన్నారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడి ఒత్తిడితో కేసులు పెడుతున్నారన్నారు.పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలంటూ నర్సీపట్నం రూరల్ పోలీసులకు నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ మరియు పార్టీ నాయకులు తో కలిసి వినతి పత్రం అందచేశారు.

# భూదాన్ డే వజ్రోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** భూస్వాముల నుంచి సేకరించి, పేదల జీవనోపాధి కోసం పంపిణీ చేసిన భూధానోద్యమ భూములను పరిరక్షించాలని మాజీ ఎంపీ అజీజ్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూదాన్ పోచంపల్లి తెలంగాణ టూరిజం హాల్ లో వినోభాబావే భూదాన్ డే వజ్రోత్సవ వేడుకలను తెలంగాణ, ఏపీ సర్వోదయ మండల్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జాతీయ సర్వ సేవా సంఘ్ అధ్యక్షులు చందన్ పాల్, మేనేజింగ్ ట్రస్టీ షేక్ హుస్సేన్, దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భూదాన్ ఉద్యమంలో మొట్టమొదటి భూదానం చేసిన వెదెరె రామచంద్రా రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వోదయ అధ్యక్షులు నీలం రాంబాబు నాయుడు మాట్డాడుతూ మహారాష్ట్రలో పుట్టి దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన వినోభాబావే ఆశయాన్ని రియల్టర్లు, స్వార్థ రాజకీయ నాయకులు నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినోభాబావే దేశ వ్యాప్తంగా పాదయాత్ర చేసి దాదాపు 46 లక్షల ఎకరాల భూమిని సేకరించి, పేదలకు పంచారని తెలిపారు. తెలంగాణ సర్వోదయ మండల్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా పలువురు భూదానోద్యమంలో భూములను ఇచ్చారని తెలిపారు. నాడు రాష్ట్ర వ్యాప్తంగా కోటీ 70 లక్షల జనాభా ఉన్నప్పుడు భూమి కోసం సాయుధ పోరాటాలు జరిగాయని, నేడు 4 కోట్ల జనాభా ఉన్నా కూడా భూమి కొనుగోలుపై పరిమితిని విధించకపోతే ఎలా అని ప్రశ్నించారు. స్వార్థ ప్రయోజనాల కోసం పేదల బతుకులుతో ఆడుకుంటున్న నకిలీలను తరిమికొట్టాలని, తెలంగాణ ఏపీ ప్రభుత్వాలు భూధాన్ యజ్ఞ బోర్డులను ఏర్పాటు చేసి ప్రజలకు మేలు చేసే విదంగా తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండల్ మహిళా కన్వీనర్ లు యాదమ్మ, ఎన్. దత్తమణి,ప్రధాన కార్య దర్సులు,ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు,జిల్లా కార్య దర్సులు సర్వోదయ మండల్ ముఖ్య నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# భూలోకమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):–** మండలంలోని గంటికొర్లం గ్రామంలో భూలోక అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఏయూ శతాబ్ది ఉత్సవాలకు కమిటీల ఏర్పాటు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** ఏడాది పాటు నిర్వహించనున్న ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలకు కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ అధ్యక్షతన ఏయూ ప్రిన్సిపల్‌తో సెనేట్‌హాలులో సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న జరగనున్న ప్రారంభ వేడుకలకు రాష్ట్ర గవర్నర్‌ను ఆహ్వానించేందుకు వీసీ ప్రయత్నించగా తాను రాలేనని వేరే కార్యక్రమాలు ఉన్నట్లు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చెప్పినట్లు తెలిసింది. ఈ కార్యక్రమానికి ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపకులు, పారిశ్రామిక వేత్త గ్రంధి మల్లికార్జునరావు (జి.ఎం.ఆర్.), ఇస్రో మాజీ ఛైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ ఎస్.స్వామినాథన్‌లను ఆహ్వానించాలని గవర్నర్ సూచించినట్లు తెలిసింది. ప్రారంభ వేడుకలు ఈనెల 26న సాయంత్రం బీచ్ రహదారిలో గల ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో రెండున్నర గంటల పాటు నిర్వహించనున్నారు. ముఖ్య అతిథుల చేతులమీదుగా బ్రోచర్, లోగో, వెబ్‌సైట్ ఆవిష్కరించనున్నారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించనున్నారు.

కమిటీల ఛైర్మన్‌లు వీరే...: ఏడాది పాటు నిర్వహించనున్న వేడుకలకు సంబంధించి పలు కమిటీలను సమావేశంలో నిర్ణయించారు. అందులో ఈవెంట్స్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌గా ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజును.. పూర్వవిద్యార్థుల సంబంధాల కమిటీ ఛైర్మన్‌గా ఏయూ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పద్మశ్రీ.. డాక్యుమెంటేషన్ అండ్ లెగసీ ఛైర్మన్‌గా రెక్టార్ ఆచార్య ఎన్.కిశోర్ బాబు.. మీడియా రిలేషన్స్ ఛైర్మన్ ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు, ఫండ్ రైజింగ్ కమిటీ ఛైర్మన్ ఏయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య గిరిజా శంకర్, ఇన్‌ఫ్రాస్టక్చర్ అండ్ లాజిస్టిక్స్ ఛైర్మన్‌గా ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ ఆచార్య జి.శశిభూషణరావు, ఫైనాన్స్ కమిటీ ఛైర్మన్‌గా రిజిస్ట్రార్‌ను నియమించారు. వీరంతా కొంతమందిని సభ్యులుగా నియమించుకోవచ్చును.

# వెటర్నరీ ఏడి విధుల్లో ఉండేది ఎప్పుడు..?

- కార్యాలయ సిబ్బంది కి తెలియని ఏడి, పశు వైద్యధికారుల జాడ...
- వేలల్లో, లక్షల్లో ప్రజాధనాన్ని ప్రభుత్వ జీతాలు గా తీసుకుంటూ విధులు కు డుమ్మా...!!
- తీవ్ర స్థాయి లో వెల్లువెత్తుతున్న విమర్శలు
- ఆవేదన వ్యక్తం చేస్తున్నా పాడి రైతులు..

కొరవడుతున్న జిల్లా అధికారి పర్యవేక్షణ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ (ప్రతినిధి):–** అనకాపల్లి జిల్లా పశు వైద్యశాఖ లో జిల్లా వ్యాప్తంగా పలు పశువుల ఆసుపత్రి లలో వైద్యాధికారులు నెల నెల వేలల్లో ప్రజా ధనాన్ని ప్రభుత్వ జీతాలు గా తీసుకుంటూ తరచూ విధులు కు డుమ్మా కొడుతూ ఆసుపత్రి లో కానరాని పరిస్థితులు ఎక్కువ గా కనబడుతున్నాయి. ముఖ్యంగా అనకాపల్లి జిల్లా పశు వైద్యాధికారే రూరల్ నర్సీపట్నం జోన్ లో స్పెషల్ ఆఫీసర్ గా, శాసన సభ స్పీకర్, రాష్ట్ర హెూమ్ మినిస్టర్ ఉన్న నియోజకవర్గం వర్గం లో గ్రామీణ ప్రాంతానికి పై అధికారి గా ఉన్న వెటనరీ ఏడి విధులు కు డుమ్మా కొడుతుండడం తో యదా రాజా తదా ప్రజా అన్న చందంగా నర్సీపట్నం రూరల్ లో వైద్యాధికారులు పశువైద్యశాలల్లో కనబడటం లేదని పశువుల కు అనారోగ్యం చేస్తే పశువుల ఆసుపత్రి కి వస్తే కింద స్థాయి సిబ్బంది తప్ప చికిత్స చేయడానికి వైద్యలు అందుబాటులో ఉండటం లేదని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశు వైద్యాధికారి ఎక్కడని ఎవరైనా రైతులు అడిగితే ఫీల్డ్ వెళ్లారని కింద స్థాయి సిబ్బంది చెబుతున్నారని ఫీల్డ్ కి వెళ్లిన వైద్యాధికారి మళ్ళీ సాయంత్రం అయిన ఆసుపత్రి కి వచ్చిన దాఖలాలు కనబడటం లేదని డాక్టర్ లు ఫీల్డ్ కి వెళ్తే ఏ గ్రామం వెళ్లారు, రైతులు ను ఎవరిని కలిశారు వివరాలు ఆసుపత్రి లో రిజిస్టర్ లో నమోదు చేయాలి కానీ రిజిస్టర్ లో ఇవి ఏమీ కనబడటం లేదని జిల్లా పశు వైద్యాధికారి, స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణ లోపించడం తో క్షేత్ర స్థాయి లో ఉన్న వైద్యాధికారులు, ముఖ్యంగా నర్సీపట్నం రూరల్ లో జోన్ వెటనరీ ఏడి నే గాజువాక లో నివాసం ఉంటూ అప్పుడప్పుడు మధ్యాహ్నం 12, 1గంట సమయం లో వచ్చి మళ్ళీ 2 గంటలకు కార్యాలయం సిబ్బంది కి చెప్పకుండా ఎక్కడ కు మాయమై పోతున్నారో తెలియని రహస్యం గా ఉందని దీనితో క్షేత్ర స్థాయిలో వైద్యాధికారులు విధులు కు అందుబాటులో ఉండకుండా అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఫిర్యాదు చేయడానికి వెటనరీ ఏడి ఆఫీస్ కు వెళ్తే అందుబాటులో లేకపోతే ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియడం లేదని జిల్లా అధికారుల పర్యవేక్షణ లో లోపం డొల్లతనం కారణం గా వైద్యధికారులు, ఏడి సక్రమంగా విధులు కు హాజరు కాకపోవడం లేదని స్థానిక గ్రామాల్లో పాడి రైతులు విమర్శలు గుప్పిస్తున్నారు. జిల్లా అధికారులను, మీడియా ను మేనేజ్ చేసుకొని ఏడి, పశు వైద్యాధికారులు వారానికి ఒకటి, రెండు సార్లు వచ్చి సంతకం పెట్టేసి గైరాజారు అయిపోతున్నారని ఆసుపత్రి కి రాకుండా వచ్చిన సంతకం పెట్టేసి కనిపించకుండా పక్క ఆసుపత్రిలలో ఉండవలసిన వైద్యాధికారులు ఎక్కడికి మాయమైపోతున్నారో స్థానికులు కి అంతుచిక్కని రహస్యం గా మిగిలిపోతుందని పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లక్షలాది రూపాయలు ఇచ్చి ఖరీదు చేసిన పశువులు కు సూస్తి చేస్తే ఆసుపత్రి లో వైద్యం చేసే దిక్కు లేకుండా పోతుందని తమ అనారోగ్యాన్ని



చెప్పుకోలేని నోరు లేని పశువులు బ్రతుకు తాయో, చస్తాయో తెలియని పరిస్థితుల్లో ఉన్నామని పాడి రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశు వైద్యశాలలో కానరాని ఏడి వైద్యులు పై జిల్లా పశు వైద్యాధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని నెలకు ఒకసారి సందర్శన కు వచ్చే జిల్లా పశు వైద్యాధికారి సమాచారం ముందుగానే జిల్లా కార్యాలయ సిబ్బంది తో తెలుసుకొని ఆ రోజు మాత్రం ఏడి పశు వైద్యాధికారులు ఆసుపత్రి లో టన్షన్ గా ప్రత్యక్షం అవుతున్నారు. ఈ విషయమై నర్సీపట్నం రూరల్ జోన్ ఏడి ని విశాఖ సమాచారమ్ జిల్లా ప్రతినిధి వివరణ అడగగా ఈ మధ్య అప్పుడప్పుడు ప్రభుత్వ సర్వేల గురించి ఫీల్డ్ కి వెళ్తున్నారని చెప్పారు. మరి సర్వే లు లేని రోజు ఫీల్డ్ కి వెళ్లి వైద్యులు ఏమి చేస్తున్నారని పాత్రికేయులు ఏమీ చేస్తున్నారని రిజిస్టర్ లో ఎందుకు నమోదు చేయడం లేదని అడిగితే సమాదానం చెప్పకుండా నీళ్లు నమ్ములుతున్నారు. జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీ లు చేసి చర్యలు తీసుకుంటే తప్ప విధులు కు హాజరు కానీ ఏడి పశు వైద్యాధికారి విధుల లో బాధ్యత యుతంగా ఉండరని పాడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పశు వైద్యాధికారులు ఆసుపత్రి లలో ఉండే లాగా జిల్లా పశు వైద్యాధికారి దృష్టి సారించివిధులకు డుమ్మా కొడుతున్న ఏడి, అధికారులు పై కఠిన చర్యలు తీసుకోవాలని పాడి రైతులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# తాడి గ్రామం సమస్య పరిష్కారానికి చర్యలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):** పరవాడ మండలం ఫార్మసిటీలో గల తాడి గ్రామం సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలంలో ప్రధాన సమస్యలైనా లితాడి తరలింపులి మరియు లిపెదముసిడివాడ ల్యాండ్ పూలింగ్‌లి భూ సమస్యపై గురువారం పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పెదముసిడివాడ ల్యాండ్ పూలింగ్ భూ బాధితులు మరియు తాడి నాయకులతో సమావేశం నిర్వహించారు. . తాడి గ్రామం, పెదముసిడివాడ నిర్వాసితుల సమస్యల పరిష్కారం గూర్చి గతంలో తీసుకున్న చర్యలను శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మరియు అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ 20 ఏళ్లుగా తమ గ్రామం తరలించాలంటూ తాడి ప్రజల చేస్తున్న పోరాటం తనకు తెలుసునని, కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎయిర్ పోర్ట్ లో నిర్వహించిన సమావేశంలో తాడి తరలింపు పై నివేదిక తయారు చేయాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. తాను కూడా 2024 ఎన్నికల్లో గెలిచిన వెంటనే తాడి గ్రామాన్ని తరలిస్తానని హామీ ఇచ్చానని, ఇప్పటికే అసెంబ్లీలో ఈ విషయంపై మాట్లాడనని తెలిపారు. అయితే అనుకున్న సమయంలో తాడి తరలింపు జరగకపోయినా ఇప్పటికైనా గ్రామ తరలింపు విషయంలో స్పీడు పెంచాలని కలెక్టర్ గారిని కోరారు. నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ నేరుగా సమావేశం ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమని నిర్వాసితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి హెచ్ డి సి అనిత, అనకాపల్లి జిల్లా ఆర్డీవో షేక్ అయేషా, పరవాడ మండలం ఎమ్మార్వో అంబేద్కర్, మండల పార్టీ అధ్యక్షులు,బొద్దపు శ్రీనివాస్, తాడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లిఅప్పారావు, గనిరెడ్డి కనకరాజు, గొల్లవిల్లి అచ్చిబాబు, తదితరులు పెదముసిడి వాడ పంచాయతీ నుండి బలిరెడ్డి అప్పారావు. కరణంనర్సింగరావు, అర్ని అప్పారావు. బొండ అచ్చిబాబు. రావడా నాయుడు. శివశంకర్. కనకనాగేశ్వరావు మరియు రైతులు పాల్గొన్నారు.

# డార్జిలింగ్‌లో రైల్వే స్టాండింగ్ కమిటీ స్టడీ విజిట్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ అధ్యక్షతన రైల్వే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్టడీ విజిట్ డార్జిలింగ్ లో ఈశాన్య సరిహద్దు రైల్వే ఐ ఆర్ సి టి సి మరియు ఐ ఆర్ సి ఓ ఎన్ సమక్షంలో రైల్వే బోర్డు కమిటీ సభ్యులు మరియు రైల్వే ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీ.ఎం రమేష్ మాట్లాడుతూ రైల్వే ప్రాజెక్టులు పర్యవేక్షణ మరియు సమన్వయం కోసం కమిటీ సభ్యులతో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది అని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు తో సమావేశానంతరం రైల్వే పనితీరును మెరుగుపరచడానికి పలుమార్గాలను కమిటీ సభ్యులు మరియు ఉన్నత అధికారుల నుంచి స్వీకరించి నివేదిక తయారు చేసి రైల్వే మంత్రిత్వ శాఖకు సిఫార్సు చేస్తామన్నారు.

## Spoken English -30

గమనించాల్సిన విషయం

(I) am

(He, she, it) is

(We, you, they) are

1. ప్రస్తుతం ఉండటం (Present state of being)
2. క్రమం తప్పకుండా/ ఎప్పుడూ ఉండటం (Regular state of being/ state of being always)

EXERCISE

Practise the following aloud in English.

Kundan: నువ్వు సాయంత్రం పూట ఇంట్లో ఉంటావా?

Lalith: లేదు. నేను సాయంత్రం పూట ఇంట్లో ఉండను. లైబ్రరీలో ఉంటాను.

Kundan: మరి ఇప్పుడు సాయంత్రం కదా! ఇంట్లోనే ఉన్నావు? (But it తో ప్రారంభించండి)

Lalith: ఈరోజు శుక్రవారం. శుక్రవారం లైబ్రరీకి సెలవు. అందువల్ల ఇంట్లోనే ఉన్నాను.

Kundan: అది మంచి లైబ్రరీయేనా?

(ఇది Question కదా! అందువల్ల ముందు verb, తర్వాత subject రావాలి))

Lalith: అది చాలా పెద్ద లైబ్రరీ. (It isతో ప్రారంభించండి). అక్కడ చాలా పుస్తకాలూ, అన్ని పత్రికలూ ఉంటాయి.

Kundan: ఆ లైబ్రరీ ఎప్పుడు తెరిచి ఉంటుంది?

(When తో ప్రారంభించండి.

Lalith: పొద్దున తొమ్మిది నుంచి రాత్రి 8 వరకు.

(AM/ PM వాడకండి. అవి గ్రాంథికం. మామూలు Spoken English లో Morning/ Evening వాడతాం).

Answers

Kundan: Are you at home in the evenings?

(Evenings - Regular State of Being)

Lalith: No. I am not at home in the evenings. I am in the library.

Kundan: But it is evening now. You are at home.

Lalith: Today is Friday. Friday is a holiday for the library.

Kundan: Is it a good library?

Lalith: It is a big library. There are many books and all news papers and magazines.

Kundan: When is the library open?

Lalith: From morning 9 to/ till 8 in the evening.

Am/ is/ are – ఇవి "be" forms - They talk of regular/ present states of being. అంటే 'ఎప్పుడూ ఉండటం/ ప్రస్తుతం ఉండటం గురించి తెలియజేస్తాయి.

a) I am here at this time everyday (Am - Regular State of being/ క్రమం తప్పకుండా ఉండటం).

b) I am at the Railway Station (నేను రైల్వేస్టేషన్లో ఉన్నాను – ప్రస్తుతం)

c) I am in Vijayawada (నేను విజయవాడలో ఉంటాను – ఎప్పుడూ/ నేనుండేది విజయవాడలో)

d) He is at office from 10 to 5.

(అతడు 10 నుంచి 5 వరకూ Officeలో ఉంటాడు. is - Regular)

e) He is at home (is - now - ప్రస్తుతం)

f) He is a teacher (???? teacher - వృత్తి కాబట్టి ఎల్లప్పుడూ)

g) Where are the students? (విద్యార్థులు ఎక్కడ ఉన్నారు? - are - – ప్రస్తుతం)

h) The boys are not here in the evenings.

(సాయంత్రం వేళల్లో ఆ పిల్లలు ఇక్కడ ఉండరు – ఉండక పోవడం Regular)

i) The classes are at 10 everyday.

So these are the uses of the "be" forms "am/ is/ are".

Now look at the following...

Was, Were: ఇవి "be" forms. అంటే ఇవి కూడా ఉండటాన్ని గురించే తెలియజేస్తాయి – అయితే ఇవి గతం (Past) లో ఉన్న States of being ను గురించి చెబుతాయి.

India was under British rule.

భారత్ బ్రిటిష్ పాలనలో ఉండింది/ ఉండేది (Past)

We were under British rule till 1947.

(మనం 1947 వరకూ బ్రిటిష్ పాలనలో ఉండేవాళ్లం/ ఉన్నాం.)

I, he, she, it (Singular) తో was వాడతాం.

We, you, they (Plural) తో were వాడతాం.

You = నువ్వు (Singular)/ You = మీరు (Plural) అర్థం ఏదైనా, Youతో were మాత్రమే వాడతాం.

a) I was a student of that College.

(నేను ఒకప్పుడు ఆ కళాశాల విద్యార్థిగా ఉన్నాను – Past)

b) Nehru was the first Prime Minister of India.

(భారత మొదటి ప్రధానిగా నెహ్రూ ఉండేవారు/ ఉన్నారు.)

c) When was he here yesterday?

(అతడు నిన్న ఇక్కడ ఏ సమయంలో ఉన్నాడు? – Past)

d) Where were you last night?

(నిన్న రాత్రి ఎక్కడున్నావు? - Past - were)

e) We were members of that club till last month = కిందటి నెల వరకు, మేం ఆ క్లబ్ సభ్యులుగా ఉన్నాం - (Past)

f) The students of last year were all good కిందటి సంవత్సరం విద్యార్థులందరూ మంచివాళ్లు – were - (Past)

# జిల్లాలో లాభాపేక్ష లేని సంస్థలు పెరగాలి



**పాడేరు/జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):–** జిల్లా అభివృద్ధిలో భాగంగా, జిల్లాలో సేవలు అందించడానికి లాభాపేక్ష లేని సంస్థల ప్రభావం పెరగాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచిం చారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2025–26 ఆర్థిక సంవత్స రానికి జిల్లా లాభాపేక్ష లేని సంస్థల ఫోరం మొదటి సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో జిల్లా లాభాపేక్ష లేని సంస్థల ఫోరం చైర్మన్ మరియు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా సమగ్ర అభివృద్ధి, నివాసితుల సంక్షేమం కోసం జిల్లా పరిపాలన యంత్రాంగం, లాభాపేక్షలేని సంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో పరస్పర సహకారం, ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సహకారాన్ని సులభతరం చేయడం, సమాచారాన్ని పంచుకోవడం, సవాళ్లను పరిష్కరించడం, సమాజానికి సేవ చేయడంలో లాభాపేక్షలేని సంస్థలు పూర్తి సహకారం అందించాలని కోరారు. జిల్లాను రానున్న కాలంలో ఉత్తమ విద్యార్థులతో తీర్చి దిద్దాలని, శత శాతం ఆర్గానిక్ జిల్లాగా తీర్చి దిద్దటానికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అదేవిధంగా జిల్లా స్థాయి ఫోరం తో బాటు మండల స్థాయిలో ఎంపిడిఓ నోడల్ అధికారిగా వివిధ సంస్థల సహకారంతో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో పలు లాభాపేక్ష లేని సంస్థల ప్రజెంటేషన్ ను కలెక్టర్ వీక్షించారు. సైన్సు ఫర్ బెటర్ సొసైటీ, సెంటర్ ఫర్ హ్యూమానిటేరియన్ అసిస్టెన్స్ ట్రస్ట్, ట్రైబల్ హెల్త్ అండ్ వెల్ఫేర్ వాలంటరీ ఆర్గనైజేషన్, ట్రైబల్ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, నైసే ఫౌండేషన్, నవజీవన్ ఆర్గనైజేషన్, వాషన్, సృజన వెల్ఫేర్ అసోసియేషన్, లైఫ్ ఫౌండేషన్, అగ్రికల్చర్ అండ్ సోషల్ డెవలప్మెంట్ సొసైటీ, సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ, దండకారణ్య ఎడ్యుకేషనల్ సొసైటీ, ది ఎబిలిటీ పీపుల్, లయ ఫౌండేషన్, శారదా వేలీ డెవలప్మెంట్ ఫౌండేషన్ తదితర లాభాపేక్ష లేని సంస్థలు వారు చేస్తున్న, చేయబోతున్న వివిధ కార్యక్రమాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జిఎస్ డబ్ల్యు ఇంచార్జ్ పిఎస్ కుమార్, ఎపిసి స్జివామినాయుడు ల్లా వ్యవసాయ అధికారి ఎస్బిఎస్ నంద్, డిఇఓ పి బ్రహ్మాజీ రావు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎల్ రజని, స్కిల్ డెవలప్మెంట్ అధికారి డా. పి. రోహిణి, స్త్రీ శిశు సంక్షేమ అధికారి ఎన్. సూర్యలక్ష్మి, డ్వామా పిడి విద్యాసాగర్, నీతి అయోగ్ ప్రతినిధులు నారయణ రెడ్డి, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ఇ-టెండరు ప్రకటన నెం. eT-North-WAT-09-2025, తేదీ. 11.04.2025

**పని పేరు:** వాల్తేరు డివిజన్‌లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు / రాయగడ వారి పరిధిలో రాయపుర్-విజయనగరం లైను నందు బొబ్బిలి వద్ద 15 పడకల RPF బ్యారక్ నిర్మించుట.

**సుమారు పని విలువ:** ₹ 64,02,957.21.

బయానా: ₹ 1,28,100/-.

పని పూర్తి చేయు కాలం: 8 (ఎనిమిది) నెలలు.

**టెండరు ముగింపు తేదీ & సమయం:** 06.05.2025న 1500 గంటలకు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

PR-51/Q/25-26 డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు

# సందీప్ కిషన్, రీతూ వర్మ జంటగా నటించిన కామెడీ ఎంటర్ టైనర్ మజాకా.. ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ఎప్పుడూ ముందుండే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో వచ్చేస్తోంది. సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్ను సాగర్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మజాకా' సినిమాని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో రాజేష్ దండా నిర్మించిన కామెడీ ఎంటర్టైనర్ 'మజాకా' ఈ ఆదివారం(ఏప్రిల్ 20) సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!

ఈ సినిమా కథ విశాఖపట్నంలో సాధారణ జీవితాన్ని గడిపే కృష్ణ (సందీప్ కిషన్), అతని తండ్రి వెంకట రమణ (రావు రమేష్) చుట్టూ తిరుగుతుంది. కృష్ణకు పెళ్లి సంబంధాలు కుదరకపోవడంతో వెంకట రమణ మొదట తాను వివాహం చేసుకుని తర్వాత కృష్ణకు వధువును చూడాలనుకుంటాడు. కృష్ణకు మీరా (రీతూ వర్మ) పరిచయమవుతుంది, అదే సమయంలో వెంకట రమణకు యశోద (అన్ను సాగర్) కలుస్తుంది. వారి జీవితాలు ఎలా మారతాయి, మీరా మరియు యశోద ఎందుకు కలవాల్సి వస్తుంది, వారి వివాహాలు ఎలా జరుగుతాయనే విషయాలు తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే మజాకా సినిమా తప్పకుండా చూడాల్సిందే!

మజాకా కామెడీ ఎంటర్టైనర్గా థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించింది. ఈ సినిమాలోని హృదయాలను హత్తుకునే సన్నివేశాలు, భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్ను సాగర్ ప్రధాన పాత్రలు పోషించగా మురళీ శర్మ, హైపర్ ఆది, శ్రీనివాస్ రెడ్డి ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. కడుపుబ్బా నవ్వించే మజాకా సినిమాని మీరూ మిస్ కాకుండా చూసేయండి!

# "వాసుపల్లి" పిలుపుతో ఐక్యత చాటిన వార్డు ప్రెసిడెంట్లు

## రూ. 40,000 లు ఆర్థిక సాయం అందజేత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఇచ్చిన పిలుపుమేరకు దక్షిణ వైసిపి వార్డు అధ్యక్షులందరూ ఐక్యతతో నొల్లు పోతు స్వామి కుటుంబానికి రూ. 40,000 లు ఆర్థిక సాయం అందించారు.

ఈ మేరకు ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా పోతుస్వామి భార్య, కుమారుడు నొల్లు యల్లయమ్మ, నొల్లు చంటికి నగదును అందజేశారు. ఇటీవల అకాల మృతి చెందిన 37వ వార్డు వైసిపి సీనియర్ నాయకుడు నొల్లు పోతు స్వామి కుటుంబానికి సొంత నిధులతో వాసుపల్లి సాయం అందించారు. అలాగే దక్షిణ వైసీపీ శ్రేణులు కూడా ఐక్యతతో ముందుకు రావాలని ఇచ్చిన పిలుపుమేరకు మరొకసారి ఆర్థిక సాయం చేశారు. ముందుగా వాసుపల్లి కి దక్షిణ వైసిపి వార్డు అధ్యక్షులు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసి ఉంటే ఎంత కష్టమైనా ఎదుర్కోవచ్చును అన్నారు.

పార్టీ కష్టకాలంలో అంతా కలిసి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. తన మాటను మన్నించి సాయం అందించడానికి ముందుకు వచ్చిన వైసీపీ శ్రేణులు అందరికీ వాసుపల్లి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీకి పూర్వవైభవం తీసుకు రావాలన్నారు. మనతోపాటు పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన 37వ వార్డు వైసిపి అధ్యక్షుడు నోళ్ల పోతుస్వామి (పోతురాజు) మృతి ఆ కుటుంబానికే కాదు పార్టీ కి కూడా తీరని లోటు అన్నారు. వైసీపీ బ్లడ్ నర నరాల్లో నింపుకున్న అటువంటి కార్యకర్తలకు నాయకులకు అండగా ఉండడం మన బాధ్యత అని అన్నారు. అనంతరం వైసిపి వార్డు నాయకులు మాట్లాడుతూ దక్షిణ ప్రజలకు, వైసిపి నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉండే వాసుపల్లి గణేష్ కుమార్ ఇచ్చిన పిలుపుకు తామంత సహకారం ఇచ్చామన్నారు. భవిష్యత్తులో కూడా వాసుపల్లి గణేష్ కుమార్ ని ఇప్పటికే ఆదరిస్తున్న ప్రజల ఆశీస్సులతో వైసీపీ నీ అధికారంలో తీసుకువస్తామని ముక్తకంఠంతో వెల్లడించారు. కార్యక్రమంలో 27వ వార్డ్ అధ్యక్షులు సర్వేశ్వరరెడ్డి,29వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, 30వ వార్డ్ అధ్యక్షులు దశమంతలు మాణిక్యాలరావు, 31వ వార్డ్ మరియు సౌత్ ఆర్.టి.ఐ అధ్యక్షులు దొడ్డి బాపుఆనంద్, 32వ వార్డ్ అధ్యక్షులు రాజా రెడ్డి,33వ వార్డ్ అధ్యక్షులు ముత్తాబతుల రమేష్,34వ వార్డ్ అధ్యక్షులు తోట పద్మావతి, 35వ అధ్యక్షులు ఆలుపన కనకరెడ్డి,37వ వార్డ్ ఆకుల ఏసు, 38వ వార్డ్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సనపల భరత్, 39 వ వార్డ్ మరియు సౌత్ బూత్ కమిటి అధ్యక్షులు ముజీబ్ ఖాన్, 41 వ వార్డ్ అధ్యక్షులు కోడిగుడ్ల శ్రీధర్ పూర్ణిమ,42 వ వార్డ్ అధ్యక్షులు భీశెట్టి ప్రసాద్, ఎర్రినమ్మ తల్లి గుడి చైర్మన్ లండ రమణ సౌత్ కల్చరల్ వింగ్ అధ్యక్షులు సూర్య నాయుడు, చంద్ర మౌళి, అజయ్, వాసుపల్లి రాజు, రామరాజు, చింతకాయల వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రాంతంలో కాఫీ పరిశ్రమ ఏర్పాటు చేయాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):–** ప్రపంచ ప్రాఖ్యాతిగాంచిన ఆర్గానిక్ కాఫీ ఉత్పత్తి చేస్తున్న ఆదివాసి ప్రాంతం పాడేరు ఐ టి డి ఏ పరిధిలో కాఫీ పరిశ్రమ ఏర్పాటు చేసి ఆదివాసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. అరకు లోయ ఆదివాసి గిరిజన సంఘం భవనంలో మీడియా సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మండల అధ్యక్షులు జి చిన్న బాబు మండల ఉపాధ్యక్షులు కిల్లో జగన్నాథం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనకాపల్లి జిల్లాలో కాఫీ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేయడమేనని పాడేరు ఐటిడిఏ 11 మండలాల పరిధిలో ప్రపంచ ప్రాఖ్యాతిగాంచిన ఆర్గనిక్ కాఫీ ఆదివాసి రైతులు పండిస్తున్నారని సుమారు లక్షల 30 వేల మంది రైతులు 2 లక్షల ఎకరాల్లో 15 వేల మెట్రిక్ టన్నుల కాఫీ ఉత్పత్తి చేస్తున్నారని ఆదివాసి ప్రాంతంలో కాఫీ పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా మైదాన ప్రాంతంలో కాఫీ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వం ఎవరు ప్రయోజనం కోసమని ఆదివాసి ప్రాంతంలో ఐటీడీఏ ద్వారా కాఫీ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆదివాసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదివాసి ప్రాంతంలో పండిస్తున్న కాఫీ పంటను మైదాన ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆదివాసులకు అన్యాయం చేస్తే సహించేది లేదని ప్రభుత్వానికి హెచ్చరించారు.

2018 నుండి నేటి వరకు ఆర్గానిక్ కాఫీ పండిస్తున్న రైతులకు సుమారు 60 కోట్ల బకాయి తక్షణమే చెల్లించాలని కాఫీ తోటల అభివృద్ధి కోసం ప్రోత్సాక నిధులు విడుదల చేయాలని కాఫీ తోటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కాఫీ తోటలో ప్రమాదాన్ని గురవుతున్న రైతులకు భీమా పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు కిల్లో దొబులు పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగ సమాచారం

## డబ్ల్యూసీడీ తిరుపతిలో 12 ఖాళీలు



మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ తిరుపతి ఒప్పంద ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకీ దరఖాస్తులు కోరుతోంది. అర్హత గల అభ్యర్థులు ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

పోస్టు పేరు–ఖాళీలు

1. కౌన్సిలర్(ఫిమేల్): 01
2. సోషల్ వర్కర్(మేల్): 01
3. డేటా అనలిస్ట్: 01
4. ఔట్ రీచ్ వర్కర్: 01
5. పార్ట్టైమ్ డాక్టర్: 01
6. ఎర్లీ చైల్డ్‌హుడ్ సోషల్ వర్కర్(ఫీమేల్): 01
7. ఆయా(ఫీమేల్): 04
8. చౌకీదార్(ఫీమేల్): 01

10. అసిస్టెంట్ కమ్ డీఈవో: 01

మొత్తం ఖాళీల సంఖ్య: 12

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, ఇంటర్, ఎంబీబీఎస్, పీజీలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: 18 – 42 ఏళ్లు.

జీతం: నెలకు కౌన్సిలర్, సోషల్ వర్కర్, డేటా అనలిస్ట్ పోస్టులకు రూ.18,536, ఔట్ రీచ్ వర్కర్‌కు రూ.10,592, పార్ట్టైమ్ డాక్టర్‌కు రూ.9,930, ఆయా, చౌకీదార్‌కు రూ.7,944, అసిస్టెంట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు రూ.13,240.

దరఖాస్తు ప్రక్రియ: ఆఫ్‌లైన్ ద్వారా.

దరఖాస్తు ఫీజు: జనరల్ అభ్యర్థులకు రూ.250, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.200.

దరఖాస్తు ప్రారంభ తేదీ: 2025 ఏప్రిల్ 15.

దరఖాస్తు చివరి తేదీ: 2025 ఏప్రిల్ 30.

చిరునామా: మహిళా అభివృద్ధి %ఆ% శిశు సంక్షేమ శాఖ, తిరుపతి.

ఎంపిక విధానం: కంప్యూటర్ ప్రొఫీషియెన్సీ టెస్ట్ ఆధారంగా.

## అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో ఖాళీలు



అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(%ూణజూ%) ఒప్పంద ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఏప్రిల్ 25వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

పోస్టు పేరు–ఖాళీలు

1. చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్: 01
2. లేబర్ ఆఫీసర్: 01

**మొత్తం ఖాళీల సంఖ్య:** 02

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో సీఏ, ఐసీడబ్ల్యూఏ, ఎల్ఎల్‌బీ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

దరఖాస్తు ప్రక్రియ: ఈ మెయిల్ ద్వారా. email id recruitment.adcl@gmail.com

**దరఖాస్తు చివరి తేదీ:** 2025 ఏప్రిల్ 25.

## హిందుస్థాన్ ఉర్వక్ రసాయన్ లిమిటెడ్‌లో 108 ఖాళీలు



హిందుస్థాన్ ఉర్వక్ రసాయన్ లిమిటెడ్ వివిధ విభాగాల్లో ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మే 6వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

పోస్టు పేరు–ఖాళీలు

1. మేనేజర్: 03
2. ఇంజినీర్/సీనియర్ ఇంజినీర్: 35
3. అసిస్టెంట్ మేనేజర్/డిప్యూటీ మేనేజర్: 21
4. అడిషనల్ చీఫ్ మేనేజర్: 01
5. సీనియర్ మేనేజర్: 01
6. జూనియర్ ఇంజినీర్ అసిస్టెంట్–2–గ్రేడ్–2: 47

మొత్తం ఖాళీల సంఖ్య: 108

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీటెక్, బీఈ, డిప్లొమా, ఎంబీఏ, పీజీడీఎం, పీజీ డిప్లొమా ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: జూనియర్ ఇంజినీర్ అసిస్టెంట్–2–గ్రేడ్–2కు 30 ఏళ్లు, సీనియర్ మేనేజర్‌కు 42 ఏళ్లు, అడిషనల్ చీఫ్ మేనేజర్‌కు 44 ఏళ్లు, అసిస్టెంట్ మేనేజర్‌కు 35 ఏళ్లు, డిప్యూటీజీ మేనేజర్‌కు 37 ఏళ్లు, సీనియర్ ఇంజినీర్‌కు 32 ఏళ్లు, మేనేజర్‌కు 40 ఏళ్లు.

జీతం: నెలకు మేనేజర్‌కు రూ.70,000 – రూ.2,00,000, డిప్యూటీ మేనేజర్‌కు రూ.60,000 – రూ.1,80,000, అసిస్టెంట్ మేనేజర్‌కు రూ.50,000 – రూ.1,60,000, సీనియర్ ఇంజినీర్‌కు రూ.45,000 – రూ.1,50,000, ఇంజినీర్/ఆఫీసర్‌కు రూ.40,000 – రూ.1,40,000, జూనియర్ ఇంజినీర్ అసిస్టెంట్–2–గ్రేడ్–2కు రూ.25,000 – రూ.86,4000, సీనియర్ మేనేజర్‌కు రూ.80,000 – రూ.2,20,000, అడిషనల్ చీఫ్ మేనేజర్‌కు రూ.90,000 – రూ.2,40,000.

దరఖాస్తు ప్రక్రియ: ఆన్‌లైన్ ద్వారా.

దరఖాస్తు ప్రారంభ తేదీ: 2025 ఏప్రిల్ 15.

దరఖాస్తు చివరి తేదీ: 2025 మే 6.

ఎంపిక విధానం: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

2nd pages(19).qxd 4/19/2025 9:40 AM Page 6



# యువతకు ఎంతో ఆదర్శం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

## టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ యంగ్ గ్లోబల్ లీడర్ గా ఎంపికైన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు కి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కి వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2025 జాబితాలో చోటు సంపాదించుకున్నందుకు గాను ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నా మన్నారు. వివిధ. రంగాలలో. ప్రతిభ కనబరిచిన 40 సంవత్సరాల లోపు గల వ్యక్తులను యంగ్ గ్లోబల్ లీడర్స్ గా వరల్డ్ ఎకనామిక్ ఫోరం గుర్తిస్తుంది అన్నారు. దీనిలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు యాభై కు పైగా దేశాలకు చెందిన 116 మందికి యంగ్ గ్లోబల్ లీడర్స్ గా వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఈ సంవత్సరంకుగాను చోటు కల్పించింది అని, దీనిలో మన దేశం నుండి మొత్తంగా ఏడుగురు ఉండగా ఈ జాబితాలో రామ్మోహన్ నాయుడు చోటు దక్కించుకున్నారు అని, ఇటువంటి ఘనత సాధించిన సిక్కోలు బిడ్డ మన రాష్ట్రానికి దేశానికి ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నిర్దేశించిన మార్గంలో అనునిత్యం వారి పరివర్తనాత్మక నాయకత్వం నుండి ప్రేరణ పొందు తూ తిరుగులేని నిబద్ధతతో అద్భుతాలు సృష్టిస్తున్న రామ్మోహన్ నాయుడు నేటి యువతకి ఎంతో ఆదర్శం అని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని దాడి రత్నాకర్ ఆకాంక్షించారు.

# భర్త వేధింపులతో వివాహిత ఆత్మహత్య



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):–** మండలం లోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన అధికార కృష్ణవేణి అలియాస్ సరోజిని వయసు 32 సంవత్సరాలు, అను ఆమెకు, 12 సంవత్సరాల క్రితం చెట్టు పల్లి గ్రామానికి చెందిన అధికార రాజేష్ తో వివాహం జరిగింది. వారికి ఇద్దరు ఆడపిల్లలు, గత మూడు సంవత్సరాల నుంచి భర్త వేధిస్తున్నారని, మనస్థాపంతో గురువారం తెల్లవారి గం. 8. 10 నిమిషాల సమయం లో, పిల్లలు స్కూల్ కి వెళ్ళిన తర్వాత,ఎవరు ఇంట్లో లేని సమయంలో చీరతో ఉరివేసుకొని మరణించడం జరిగింది. దీనిమీద కేసు నమోదు చేసి, శవ పంచనామా చేసిన అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించామని రూరల్ సీఐ రేవతమ్మ తెలిపారు.

# నాటు సారా, నల్ల బెల్లం ధ్వంసం





**చోడవరం, (విశాఖ సమాచారమ్):–** చోడవరం ఎక్సైజ్ పరిధిలో గత ఆరు నెలలుగా వివిధ కేసుల్లో పట్టుకున్న నాటు సారా, మద్యం బాటిల్స్, నల్లబల్లాన్ని ఎక్సైజ్ అధికారులు గురువారం ధ్వంసం చేశారు. విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు అనకాపల్లి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ టి.రాజశేఖర్ ఆధ్వర్యంలో చోడవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.వి పాపునాయుడు మధ్యవర్తుల సమక్షంలో 3329 కేజీల నల్ల బెల్లము, 85.89 లీటర్ల నాటు సారాయి మరియు 305 (180 ఎం ఎల్ పరిమాణం) మద్యం బాటిల్స్, 7 బీర్ బాటిల్స్ (650 ఎం ఎల్ పరిమాణం) ను ధ్వంసం చేసారు.

ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కె.హనుమంతు ,వారి సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):–** జి. మాడుగుల మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కు పార్టీ నాయకులు సభ్యత్వం తీసుకున్న సభ్యులు కు కార్డులు అందజేస్తున్న రు. నియోజకవర్గం ఇంచార్జి గిడ్డి ఈశ్వరి ఆదేశాలు తో పార్టీ పంపించినకార్డులు ను ప్రతి గ్రామం గ్రామ బూత్ కమిటీ లా అధ్యర్యం అందజేస్తున్న మని మండల పార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు కార్యదర్శి కిముడు కళ్యాణం అన్నారు.శుక్రవారం నాడు. కొరపల్లిలో పంచాయతీ లో కోరబు. శ్రీనివాసరావు. కుళు పాడు లో.కొండపల్లి నితిన్ లక్ష్మణ్ రావు. పేదలంకలో నాగరాజు అధ్యర్యం. పంపిణీ చేసారు.వంజరి చి రంజీవి. తూర్రే కొండలరావు. భాస్కరరావు. కృష్ణ మూర్తి. గ్రామ. బూత్ ఇంచార్జి లు. పార్టీ నాయకులు. కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 19 -23 వరకు కేరళ ఆయుర్వేదం శిబిరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** దీర్ఘకాల రోగాలకు ఆయుర్వేద పంచకర్మ విధానం ద్వారా చికిత్స అందించేందుకు ఏప్రిల్ 19 -23 వరకు కేరళకు చెందిన ప్రసిద్ధ వైద్యులచే ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్టు కేరళ ఆయుర్వేద కేంద్రం వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినూప్ తెలిపారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కే యం ఉన్నికృష్ణన్ ఐదు రోజుల పాటు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. హైపర్ టెన్షన్ (ఆందోళన) , ఆర్థరైటీస్ (కీళ్ళ వ్యాధులు ), పక్షవాతం, నడుం నొప్పి, స్పాండిలైటిస్, మానసిక వత్తిడి, నిద్రలేమి, రుమాటిజం వంటి సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అపాయింట్మెంట్ సంప్రదించాలనుకే వారు రామ్ నగర్ జివిఎంసి గేటు ఎదురు లైన్, మురళీనగర శ్రీదేవి పార్క్ వద్ద గల తమ కేంద్రాల్లో సంప్రదించవచ్చునన్నారు.

అపాయింట్మెంట్ కొరకు 8008000670/ 7675861446/ 9133106060 నెంబర్లో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

# ఎందులోనూ తీసిపోని దివ్యాంగులు

## హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల



**చోడవరం, (విశాఖ సమాచారమ్):–** ప్రభుత్వం ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో చోడవరం జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాతయ్య బాబు మాట్లాడుతూ దివ్యాంగులు అంటే చాలా మందికి చిన్నచూపనీ,కానీ అన్నీ ఉన్నవారికంటే వారు ఏ మాత్రం తీసిపోకుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారన్నారు. దివ్యాంగులు వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను వినియోగించుకుని పురోగతి వైపు అడుగులు వేయాలన్నారు.. ముఖ్యమంత్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దివ్యాంగుల మెరుగైన జీవనానికి ఎంతో కీలకం అయిన విద్యా, ఉపాధి, ఆరోగ్యం, సంరక్షణ, సాంకేతికరంగాల్లో వారికి అవకాశాలను అందించడంలో కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా అందుబాటులో ఉంటుందన్నారు.ఈ సందర్భంగా 23 బ్రైలీ కిట్లు,09 బ్యాటరీ సైకిళ్ళు , 46 సీపీ కుర్చీలు, 9 ట్రై సైకిల్లు, సి పి చైర్స్ 46, రొల్లటర్లు 8 , టి ఎల్ ఎం 13, ట్రై సైకిల్స్ 12, వీల్ కుర్చీలు 73, హీరింగ్ పరికరాలు 69 కలిపి మొత్తంగా 262 మంది లబ్ధిదారులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.అప్పారావు నాయుడు, ఎస్ఎస్ ఏ ఏపీసి జయ ప్రకాష్, ఐ.ఈ కోఆర్డినేటర్ శకుంతల, తహసిల్దార్ రామరావు, ఎంపీడీఓ ఆంజనేయులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డెడ నాగ గంగాధర్, ఎంఈఓ సింహాచలం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐ.వెంకట రామిరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ సత్తిబాబు, ఎంపీటీసీ కొట్టాపు రూప జిల్లా, మండల అధికారులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీతో పాటు ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):–** విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాచిపెంట అప్పల నరస మాట్లాడుతూ ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియా లో ఆదివాసి గిరిజనులు యువతి యువకులకు ఉపాధి లేక నిరుద్యో గులుగా అప్పులు చేసి డీఎస్సీ కోచింగ్ సెంటర్ లలో ఫీజులు చెల్లించి శిక్షణ తీసుకుంటున్న నిరుద్యో గులకు ఉపాధి కల్పన కోసం ఆదివాసి గిరిజన స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా డిమాం డ్ చేయడం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఆదివాసి ప్రాంతంలో ఉన్న ఉపాధి అవకాశాలు ఆదివాసి గిరిజన యువతీ యువకులకు ఉపాధి లేకుండా చేయడానికి కుట్ర చేస్తుంది .గిరిజన ప్రాంతంలో ఉద్యోగ ఉపాధితో పాటు సహజ సంపదలు కుల్లగొట్టడానికి కూటమి ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తుంది.

అధికారంలో రాకముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరకులో ఎన్నికల ప్రచార సభలో జివో నెంబర్ 3 పునరుద్ధరణ చేసి ఈ ప్రాంతంలో ఉన్న యువతి యువకులకు 100% ఉపాధి కల్పిస్తామని వాగ్దానం చేశారు వాగ్దానం చేసిన నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి జీవో నెంబర్ 3 చట్టబద్ధత కోసం కానీ గిరిజన స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విషయంలో కానీ ఎటువంటి చొరవ తీసుకోకుండా ఆదివాసి గిరిజన యువతి యువకులకు తీవ్రంగా మోసం చేయడానికి కుట్ర చేస్తుంది. మెగా డీఎస్సీ తో పాటు ఆదివాసి స్పెషల్ డిఎస్సి ప్రకటన చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మండల కార్యదర్శి వర్గ సభ్యులు పొద్దు బలదేవ్, జన్ని భగత్ రామ్ పాల్గొన్నారు.

# మజ్జిగ చలివేంద్రానికి విశేష స్పందన



**పరవాడ, (విశాఖ సమాచారమ్):–** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్ నాయుడు వెల్డింగ్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రానికి రోజురోజుకి విశేష స్పందన లభిస్తుందని నిర్వహికులు తెలిపారు. శుక్రవారం లలిత పవర్ సొల్యూషన్ ఇన్వెర్టర్ అధినేత గొర్లి కనకం కనకమహాలక్ష్మి దంపతులు మజ్జిగ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బొద్దపు అయ్యబాబు, గణేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ బకాయిలు చెల్లించండి

## ఆందోళన చేసిన ఉపాధి హామీ కూలీలు



**కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్):–** కె కోటపాడు, గొండుపాలెంలో ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలని శుక్రవారం ఆందోళన చేపట్టారు అనంతరం గీతకార్మికసంఘం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రాదేముడు మద్దతుగా మాట్లాడారు,జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 55 కోట్లు బకాయిలు ఉన్నాయని తెలిపారు. సకాలంలో బకాయిలు చెల్లింపులు చేయని సంభందించిన శాఖ పై కూలీలు కేసులు పెట్టు కోనె అవకాశం చట్టంలో ఉందని అటువంటి అప్పుడు కూలీలు ఎందుకు ప్రభుత్వం పై కేసులు పెట్ట కూడదో సమాదానం చేప్పాలని ప్రశ్నించారు?

ఆ పరిస్తితి రాక ముందే తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసారు,ఈ సంవత్సరం కోత్త పనులుకు గాను 7 రూపాయలు పెంచి ఉపాధి కూలీలు పండగ చేసుకోమంటు ప్రభుత్వ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు,మండు టెండలో పని చేస్తున్న కూలీలకు కనీసం టెంట్ సౌకర్యం కూడా కల్పించలేని నిస్సహాయిత స్థితిలో ప్రభుత్వ ఉందన్నారు గతంలో తట్టా గునపాపం పార మంచి నీళ్ళు ట్రావిలింగ్ సమ్మర్ ఎలవెన్సులు ఇచ్చే వారని అవి పూర్తిగా కట్ చేసి 7 రూపాయలు పెంచి నట్లు ప్రకటించడం అన్యాయమన్నారు.ఉపాధి హామి శాఖకు పవన్ కళ్యాణ్ వంటి వ్యక్తులు మంత్రులు గా ఉండి కూలీలు కష్టాన్ని అర్థం చేసుకోక పోవడం విచార కరమ న్నారు,ఉపాధి హామీ కి లక్ష కోట్లు ఉన్న బడ్జెట్ ను నరేంద్ర మోడీ ప్రభుత్వం దశలవారీగా 62 వేలు కోట్లు కు తగ్గించుకుంటూ వచ్చిందన్నారు

నిత్యవసర ధరలు వీపరీతంగా పెరిగి పోవడం కూలీలకు ఇచ్చే 307 రూపాయలు కూలీ ఎమూలకు సరిపోదన్నారు,13 వారాలు నుండి బకాయిలు నేటికీ చెల్లించక పోవడం కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు మేటిరియల్ చార్జీలు వీపరీతంగా పెంచెసి కూలీలు పోట్ట గోడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు రాష్ట్రంలో ఉపాధి కూలీలు కష్టం పైనే రాష్ట్రం అబివృద్ది ఉందన్నారు కూలీలు పనులు చేస్తే కేంద్రం నుండి వచ్చే మేటిరియల్ చార్జిలతో సి సి రోడ్లు పంచాయతీ భవనాలు స్కూల్ ప్రహరీ గోడలు పసువులు సెడ్డులు వంటి అనేక అబివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు

ఉపాధి కూలీలకు పనులు కల్పించడంలో మొదటి స్థానంలో అనకాపల్లి జిల్లా ఉందని జిల్లా కలెక్టర్ గారే స్వాయాన ప్రకటీంచారని మరి పనిచేసిన కూలీలకు కూడా బిల్లులు చేల్లింపులో మొదటి స్థానంలో ఉండాలి కాదా!అని ప్రశ్నించారు వెంటనే పెండింగ్ లో ఉన్న బకాయిలు చేల్లించాలని బకాయిలు చేల్లింపులు చేయని ప్రభుత్వ పై ఎందుకు కేసులు పెట్టకూడదో సమాదానం చేప్పాలని డిమాండ్ చేసారు,ఈకార్యక్రమంలో అదికసంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# మీడియా రంగంలో ఆకాశమంత సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది..సక్రమంగా వినియోగించుకోవాలి



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):–** ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా (ఏ పి జే యు ) అమరావతి కాపిటల్ రీజియన్ శాఖ కు ఈ క్రింది కార్యవర్గాన్ని ఈ రోజు విజయవాడలోని ఛాంబర్ అఫ్ కామర్స్ హాల్లో జరిగిన రీజియన్ సర్వసభ్య సమావేశం లొ ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు ఏ పి జే యు రాష్ట్ర అధ్యక్షులు జాలే వాసుదేవనాయుడు, ప్రధానకార్యదర్శి చలాది పూర్ణచంద్ర రావు లు నూతన కమిటీని ప్రకటించి వారికి అభినందనలు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు (రిటైర్డ్) వంకాయలపాటి కామేశ్వరరావు సందేశమిస్తూ రాజధాని ప్రాంత కమిటీ అంటే అత్యంత ప్రాధాన్యత కలిగి, రాష్ట్ర వ్యాప్తంగా ఏంతో గౌరవం కల్గించే శాఖ అని అలాంటి శాఖలో సేవలు అందించటం గొప్పవిషయం అన్నారు. జర్నలిజంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరిగి వేగంగా సమాచారం అందించే వీలున్నదన్నారు.అయితే ఈ పెరిగిన వేగంలో వార్తలు మరింత కచ్చితంగా ఉండాలని, గాలి పోగుచేసి రాయకూడదన్నారు.

అనంతరం అధ్యక్షులు జాలే వాసుదేవ నాయుడు,ప్రధాన కార్యదర్శి చలాది పూర్ణచంద్ర రావులు నూతన కార్యవర్గంని పత్రికలకు విడుదల చేశారు.

అధ్యక్షులుగా పొక్కులూరి సుబ్బారావు (గీతా సుబ్బారావు )(డెక్కన్ క్రానికల్, ప్లెడ్జి తదితర ఆంగ్ల పత్రికల్లో అపార అనుభవం వున్న సీనియర్ పాత్రికేయులు) ఉపాధ్యక్షురాలుగా కె. పద్మావతి,ప్రధాన కార్యదర్శిగా బి.యామినీ కృష్ణ, కోశాధికారిగా విస్సాప్రగడ దుర్గాప్రసాద్ (యూ ఎన్ ఐ బ్యూరో )లతో పాటు కార్యవర్గ సభ్యులుగా ఎం.వి. రమేష్, విజయ జ్యోతి కామేశ్వరరావు,ఎం. గోపీచంద్, బాబు.జి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే యూనియన్ న్యాయ సలహాదారుగా ప్రశముఖ హైకోర్ట్ అడ్వకేట్ కే. రామచంద్ర మూర్తి (మంగళగిరి) యూనియన్ ఆడిటర్గా ప్రముఖ సీనియర్ ఆడిటర్ పోతుకూచి శివరామకృష్ణలు వ్యవ హరిస్తారని వాసుదేవ నాయుడు, పూర్ణచంద్ర రావులు సమావేశం అనంతరం ఒక ప్రకటనలో తెలిపారు.

రెండేళ్ల పాటు పదవికాలంలో వుండే వీరిని రాష్ట్ర యూనియన్ ని మరింత బలపడే విధంగా కృషిచేసి, 35 ఏళ్లుగా యూనియన్ సాధించిన పేరు ప్రఖ్యాతులను మరింతగా పెంచేలా కృషి చెయ్యాలని, యూనియన్ పేరుని దుర్వినియోగం కాకుండా చూడాలని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్సులు వాసుదేవ నాయుడు, పూర్ణచంద్రరావు లు ఈసందర్భంగా కోరారు.

**చలాది పూర్ణచంద్ర రావు**
**ప్రధానకార్యదర్శి, ఏపిజేయు**
**9491545699**

# హనుమాన్ శోభాయాత్ర జయప్రదం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఈనెల 26న అనకాపల్లి జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ఎత్తున జరగనున్న హనుమాన్ శోభాయాత్ర లో పాల్గొని జయప్రదం చేయాలని ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డులో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి డి నాయుడు,ప్రాంత సభ్యులు శ్రీకాళహస్తి వాకర్స్ ను కోరారు. వాకర్స్ అందరికీ తెలుగు క్యాలెండర్ మరియు హా నుమాన్ శోభ యాత్రకు సంబంధించిన కరపత్రాలు అందజేసి వారిని శోభాయాత్రకు ఆహ్వానించారు. స్థానిక సుంకర మెట్టు సూర్యనారాయణ స్వామి సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద నుండి శోభాయాత్ర ప్రారంభమవుతుందని వారికి తెలిపారు.

# పర్యావరణ మార్పుల ప్రభావం పై శిక్షణ

**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం సుకూరు పుట్టు గ్రామం లో ఆదివాసి మిత్ర వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యం లో 2 రోజులు పర్యావరణ మార్పుల ప్రభావంపై గ్రామ స్థాయిలో సుకురుపుట్టు, బొక్కెలు, బొడ్డుమామిడి, దొడ్డిపల్లి,పాలమామిడి శంక గ్రామస్థులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సీఈఓ మన్మథరావు గారు మాట్లాడుతూ పూర్వకాలంలో ఉండే వాతావరణం ఇప్పుడున్న వాతావరణంలో అనేక మార్పులు సంభవించడం జరుగుతుంది. ఇది జరగడానికి కారణం చెట్లు నరికివేయడం, అడవులను కాల్చివేయడం, వాహనాలు అధికంగా ఉపయోగించడం, పరిశ్రమలు, క్వారీలు మొదలైన వాటి వలన విషవాయువులు కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్, నైట్రోజన్ డై ఆక్సైడ్ వంటి వాయువులు వెలువడడం వలన వాతావరణంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఈ వాయువులు పెరుగుతూపోవడం వలన ఈ భూమిమీద జీవి అనేదే బ్రతకడం కష్టంగా మారుతుంది. కావున పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మన అందరిమీద ఉంది. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి మొక్కలు నాటాలని అందువలన అడవులు పెరిగి పర్యావరణాన్ని రక్షించుకోవచ్చు అని పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని ఆయన తెలిపారు.మానవులు . దీని వలన రకరకాల వ్యాధులు బారినుండి కాపాడుకోవచ్చు అని సూచించడం జరిగింది. పూర్వకాలంలో ఉన్న అడవులు, ప్రస్తుతానికి ఉన్న అడవుల పరిస్థితులను వివరించి సకాలంలో వర్షాలు పడకపోవడం, అకాల వర్షాలు వలన ఇబ్బంది పడవలసి వస్తుందని. భవిష్యత్ తరాల కోసం అడవులను పెంచాలని ముందస్తు ప్రణాళిక రైతులు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదివాసీ మిత్ర వెల్ఫేర్ సొసైటీ సీఈఓ మన్మథరావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేష్ , ట్రైనింగ్ కోఆర్డినేటర్ మత్యరాజు, కల్చర్ కోఆర్డినేటర్ రమేష్, పేస ఉప అధ్యక్షులు పంతులుబాబు, కార్యదర్శి వెంకటేశులు మరియు ఆదివాసిమిత్ర సిబ్బంది మరియు 5 గ్రామాల నుండి 40 మంది రైతులు పాల్గొనడం జరిగింది.

# మెగా రక్తదాన శిబిరంలో 108 మంది రక్తదాతలు



**పాయకరావుపేట, (విశాఖ సమాచారమ్):-** కాకినాడ జిల్లా, తొండంగి మండలం, వేమవరం గ్రామంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన కార్యక్రమానికి అనేక మంది యువతీ, యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం జరిగింది. శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (యన్.ఎస్. ఆర్) గారు మండుటి ఎండను సైతం లెక్క చేయకుండా 108 మంది రక్తదాతలు వచ్చి రక్తదానం చేసి ప్రాణదానం చేసిన ప్రతి ఒక్కరికి ఫౌండేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సప్తగిరి హేచరీస్ అధినేత పెదబాబు గారు, కొయ్య శ్రీనిబాబు గారు, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకు సతీష్ గారు విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు, ఇతర హేచరీల ఓనర్స్, ఫౌండేషనకు ఇప్పటి వరకు ఆర్ధిక సహకారం అందించిన చేతులు మీదగా రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు మెమెంటో, సర్టిఫికెట్, శాలువతో చిరు సత్కరం చేయడం జరిగింది. అనంతరం తుని పరిసర ప్రాంతాలలో నిస్వార్ధంగా సర్వీస్ చేస్తున్నా సేవకులకు కూడా మెమెంటోతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, వేమవరం గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం సభ్యత్వ కార్డులను పంపిణీ చేసిన నాగ జగదీష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల ప్రకారం సభ్యత్వ నమోదు కార్డులు పంపిం చారు, ఈ కార్డులను శుక్రవారం ఉదయం మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పీలా వెంకటరెడ్డిని నాయుడు వీధిలో సమావేశం ఏర్పాటు చేసి ఈ కార్డు తాలూకా ప్రాముఖ్యత, ప్రమాదంలో చనిపోయిన వారు ఎవరైనా ఉంటే వారికి ఐదు లక్షలు బీమా వర్తించే విధంగా చంద్రబాబు నాయుడు లోకేష్ చర్యలు తీసుకొని పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు గత 2014 నుండి బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని, అలాగే కుటుంబ సభ్యులకి విద్య వైద్యం సహాయం కూడా ఈ కార్డు ఉన్నవారికి ప్రత్యే కంగా గుర్తింపు ఇవ్వడం జరుగు తుందని తక్షణమే సహాయం అందిస్తారని నాగ జగదీష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ చలన చిత్ర రంగంలో దేశానికే ప్రత్యేకతను తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి దారిద్రరేఖ దిగువ ఉన్న ప్రజలు కష్టాలను చూసి తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారక రామా రావు దేశంలోనే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని, పెన్షన్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో తొలి సారిగా ఏర్పాటు చేసి బడుగు బలహీన హరిజన గిరిజన వర్గాలకు చేయూతను అందించా రని బీసీలకు రక్షణ చట్టాన్ని త్వరలో కూటమి ప్రభుత్వం తీసుకు రాబోతుందని, మరో ఐదు రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడుతుందని, వయో పరిమి తిని 42 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలకు కల్పించి నిరుద్యోగులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకోవడంతో వేలాది మందికి ప్రవేశ పరీక్షలో అర్హత సంపాదించారని నిరుద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టం చేశారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సదరం శివ అప్పారావు పెంటకోట శివరాం బొడ్డేడ ఈశ్వర్ అయ్యప్ప కొణతాల బాబురావు కొణతాల గణేష్ కాంద్రే గుల శ్రావణ్ తదితరులకు, మహిళా సంఘ సభ్యులకు ట్యాగ్ తో కూడిన ఐడెంటి కార్డులను నాగ జగదీశ్ చేతుల మీదుగా అందించారు.

# ఎస్సీ వర్గీకరణ ఆమోదానికి టిడిపి దళిత నాయకులమంతా కట్టుబడి ఉంటాం

## టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరీ



**పాయకరావుపేట, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్రంలోని దళితల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రుజువు చేశారని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరీ స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్సీ వర్గీకరణపై విలియం కేరీ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన విధి విధానాలకు అనుగుణంగా తమ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దళితులకు సమ న్యాయం చేసే విధంగా సముచిత నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయానికి రాష్ట్రంలోని దళితులంతా కట్టుబడి ఉంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో విడుదల చేసే డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా దళితులందరికీ రిజర్వేషన్ ఫలాలు అందేవిదంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని విలియం కేరీ తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంపల చినరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితులను ప్రయోజకులను చేసేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సమయంలో రాష్ట్రంలోని దళితులంతా ఐకమత్యంతో మెలగి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏడిద సురేష్ , పార్టీ సీనియర్ నాయకులు గంపల సుబ్బారావు, సలికే చిన వెంకటరమణ, బోడపాటి శ్రీను, ముంజులూరి దుర్గాప్రసాద్, ఇందుగపల్లి తాతబ్బాయి, సలికే గోవిందరావు, శీకోలు కొండబాబు, ఎమ్మిలి దుర్గ ప్రసాద్, బంగారి లక్ష్మణ్, కూంద్రపు రాజు, కుంచె ప్రసాద్, గంపల రాంబాబు, బొడ్డపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

34

# 21 న వైద్య ఆరోగ్య రంగాలపై సదస్సు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 21 న 'వైద్య ఆరోగ్య రంగాలు, ప్రభుత్వ కాలేజీల ప్రైవేటీకరణ ప్రభావాలు'అను అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్స్ ఇంచార్జి జి.ఎస్ రాజేశ్వరరావు తెలిపారు. శుక్రవారం అల్లూరి విజ్ఞినాని కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జి.ఎస్ రాజేశ్వరరావు, పూర్వ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. రామారావు,ఆంధ్ర మెడికల్ కాలేజి పూర్వ గైనిక్ విభాగాధిపతి డాక్టర్ వై.ఎల్.నర్సింగరావు, యువజన విభాగం కార్యదర్శి కె.సంతోష్ కుమార్,డాక్టర్ అన్వేష్ పాల్గొని సెమినార్ పోస్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, దివంగతులైన ప్రజా వైద్యులు,జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులైన డాక్టర్ కె.హరి ప్రసాద్ స్మృత్యర్థం ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు, ఇందులో విశ్రాంత ఐఎఎస్ అధికారి,ఎపి పూర్వ హెల్త్ సెక్రటరీ డాక్టర్ పి.వి.రమేష్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ సత్యవరప్రసాద్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. దీనికి ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి రమణయ్య అధ్యక్షత వహిస్తారని తెలిపారు. పూర్వ జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.రామారావు. మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా వుంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని,కావున ప్రభుత్వమే వైద్య ఆరోగ్య రంగాన్ని నిర్వహించాలని, కానీ దీనికి భిన్నంగా ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయని, రాష్ట్రంలో నిర్మాణంలో వున్న 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో నిర్వహిస్తామని చెప్పడం అంటే ఇది అంతిమంగా ప్రైవేటీకరణకు దారితీసి వైద్య విద్య ఖరీదు అయి ఎక్కువ మంది విద్యార్థులకు అందని ద్రాక్ష అవుతుందని,మెడికల్ సీట్లను కొనుక్కుని డాక్టర్లు అయినవారు సామాజిక బాధ్యతకు తిలోదకాలిస్తారని,వైద్యం ఖరీదు అయి ప్రజలకు అందుబాటులో ఉండదన్నారు.

వైద్య ఆరోగ్య రంగాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్తో కలిసి నిర్వహించడమనే ఆలోచనను. విరమించుకోవాలని కోరారు.ఆంధ్ర మెడికల్ కాలేజీ గైనిక్ పూర్వ హెడ్ ఆఫ్ దిడిపార్ట్మెంట్ డాక్టర్ వై.ఎల్.నరసింగరావు మాట్లాడుతూ దేశం యొక్క స్థూల జాతీయోత్పత్తిలో 5 శాతం వైద్య ఆరోగ్యరంగం కోసం ఖర్చు పెట్టాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిందని,కానీ ప్రభుత్వాలు ఈ రంగం మీద చాలా నామమాత్రంగానే ఖర్చుపెడుతున్నాయని, దీనివలన,ముఖ్యంగా పేద ప్రజలు తమ ఆరోగ్యాలు బాగు చేసుకోవడానికి తమ జేబుల్లోంచి ఎక్కువగా ఖర్చు పెట్టాల్సి వచ్చి,వారు మరింత పేదరికంలోకి జారిపోతున్నారని చెప్పారు.

కావున ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాలు విడనాడి ప్రభుత్వమే వైద్యారోగ్య రంగాన్ని నిర్వహించాలని కోరారు.ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ సదస్సుకు మెడికల్ అండ్ హెల్త్ విభాగానికి చెందిన సిబ్బంది,మెడిసిన్,, నర్సింగ్ చేస్తున్న విద్యార్థినీ విద్యార్థులు,ఇతర ప్రజానీకమంతా హాజరై జయప్రదం చేయాల్సిందిగా వక్తలు కోరారు.

# పరవాడలో టీడీపీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** పరవాడ మండలం గొర్లివానిపాలెం గ్రామంలో పరవాడ మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్, జిల్లా టిడిపి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి ఆధ్వర్యంలో శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయ%శీ%ను ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా పార్లమెంట్ సభ్యులు ముతకుమిల్లి భరత్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమిలో భాగంగా చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని వాటన్నిటిని సర్దుకుపోవాలని కార్యకర్తలకు తెలిపారు. బాబ్జి గ మాట్లాడుతూ కార్యకర్తల అండగా నేను ఎప్పుడు మీ ముందు ఉంటాను. కార్యకర్తలకు కష్టం వస్తే నేను వస్తాను అని తెలియజేస్తూ పెందిర్తి లో నాయకులందరూ కార్యకర్తలు ఒకే మాట మీద ఉండాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఉత్తరం ఇంచార్జ్ వెళ్ళంకి భరత్ , పైల జగన్నాధ రావు , మాసవరపు అప్పలనాయుడు , వియ్యపు చిన్నా, రెడ్డి నారాయణరావు, కాళ్ల వరలక్ష్మి, కన్నూరు దేవి వెంకటరమణ, గొర్లి కనకారావు, పైల రామచంద్రరావు, గొర్లి శ్రీనివాసు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు మార్కెట్ చైర్మన్ గా మచ్చల మంగతల్లి



**పాడేరు/జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అగ్రికల్ మార్కెట్ కమిటీ చైర్మన్. గా కొయ్యూరు మండలం చెందిన సీనియర్ బిజెపి మచ్చల మంగ తల్లిని నియమించారు. కూటమి ఒప్పందంలో భాగముగా రాష్ట్ర బిజెపి పార్టీ మంగ తల్లి పేరున ప్రతిపాదించడంతో ప్రభుత్వం ఆమెను నియమించింది. ఆమె కొయ్యూరు మండలం కొండ గోకిరి పంచాయితీ కొత్త పాడి. ఆమె రాష్ట్ర నాయకులు స్వర్గీయ లోకుల గాంధీ తో పార్టీకోసం కలసి పనిచేసారు. ప్రస్తుతం కొయ్యురు మండల బీజేపీ మహిళఅధ్యక్షురాలుగా ఉన్నారు. ఆమె నీయమ్మ నియమకం పట్ల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అవంతి పాలిటెక్నిక్ కళాశాలలో పోలీసెట్-2025 నమూనా పరీక్ష నిర్వహణ

**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):-** స్థానిక మాకవరపాలెం అవంతి పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం నాడు పోలీసెట్-2025 నమూనా పరీక్ష (మోడల్ పరీక్ష) ను నిర్వహించనున్నారు. ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు కళాశాలకు ఉదయం గం. 9:30 ని. కు బాల్ పాయింట్ పెన్, పెన్సిల్ మరియ ఎరైజర్ తో హాజరు కావాలని సూచించారు. ఈ పరీక్షలో మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ. 2000/-, ద్వితీయ స్థానానికి రూ.1500/- మరియ తృతీయ స్థానానికి రూ.1000/- నగదు బహుమతి ఇవ్వనున్నారు. ఈ పరీక్ష పరిసర ప్రాంతాలలో పోలీసెట్ 2025 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు చాలా ఉపయోగకరమని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. .మోహన్ రావు , పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా.ఆర్. ప్రసాద్ రావు తెలిపారు.

మరిన్ని వివరాలకు : 9989309182, 9542930753 ఈ నెంబర్ లకు సంప్రదించమని తెలిపారు.

# గంజాయి తరలిస్తున్న ఆరుగురు అరెస్ట్

## 60 కేజీల గంజాయి పట్టివేత ఒక బైక్ ఆర్ ఫోన్లు స్వాధీనం

**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):-** నర్సీపట్నంలో గంజాయితో ఆరుగురి నీ అరెస్ట్ చేసినట్లు నర్సీపట్నం డిఎస్పి పి శ్రీనివాసరావు తెలిపారు. వీరు ఏజెన్సీ నుంచి 60 కె జి లగంజాయి రవాణా చేస్తున్న ఆరుగురిని పట్టుకున్నట్లు నర్సీపట్నం శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. గబ్బడ ప్రాంతంలో రూరల్ సీఐ రేవతమ్మ, ఎస్ ఐ రాజారావు ఆధ్వర్యంలో తనఖీలు చేపట్టారని చెప్పారు. బైక్ మీద వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి బైక్ దూరంగా ఆపారని,కోయంబత్తూరు నుంచి వచ్చిన ఐదుగురు గంజాయిని హ్యాండోవర్ చేసుకుంటుండగా పట్టుకున్నామన్నారు.


వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారని, వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు.

# రెండు త్రాగు నీటి బోర్లకు శంకుస్థాపన



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలో పెదపూడి గ్రామ పంచాయతీ పరిధిలో రెండో వార్డు, మూడో వార్డు లలో ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి నిధులు తో ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు ఆశీస్సులు తో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రెండు త్రాగు నీటి బోరులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో సాగు నీటిసంఘం అధ్యక్షులు ఉండా తాతారావు, స్కూల్ చైర్మన్ రమణ, జనసేన గ్రామ అధ్యక్షులు మహేష్ తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తొలి భారత ఉపగ్రహ నౌక ఆర్యభట్ట ప్రయోగం (ఏప్రిల్ 19)


Aryabhata Satellite (1975)

అంతరిక్ష పరిశోధనలు కు ఎన్నో ఆర్ధిక వనరులు, మరెంతో సాంకేతికత పరిజ్ఞాన అవసరం. దేశ ప్రజల ప్రాధమిక అవసరాలైన తిండి, నీరు, బట్ట, వైద్యం, విద్య మొదలైన వాటికి వనరులు లేకపోయినా దేశ భవిష్యత్తు దృష్ట్యా భారత ప్రభుత్వం అంతరిక్ష పరిశోధన బాధ్యతల్ని తలకెత్తుకుంది. భారత శాస్త్రవేత్తల దేశ భక్తి , పట్టుదల, మేధస్సు తో ఆ రంగంలో దేశం తలెత్తుకుని భవిష్యత్ వైపు ఆశాజనకంగా చూస్తోంది. విదేశాలకు కూడా మనం సాంకేతిక, పరిశోధన సేవల్ని అందిస్తుండడం గర్వకారణం. భారతదేశం మొట్ట మొదటి అంతరిక్ష ఉపగ్రహం పేరు 'ఆర్యభట్ట' . ఆర్యభట్ట ప్రాచీన ప్రసిద్ధ ఖగోళ, గణిత శాస్త్రజ్ఞుడు. క్రీ. పూ 476 లో కేరళ లో జన్మించి, నలందా విశ్వ విద్యాలయంలో విద్యాభ్యాసం చేశారు. ఆయన గౌరవార్థం ఉప గ్రహానికి ఆ పేరు పెట్టారు. సుమారు 360 కిలోల బరువు గల ఆర్య భట్ట ఉపగ్రహాన్ని 1975 ఏప్రిల్ 19 న 'కాస్మోస్ 3- ఎం' అనే ప్రయోగ వాహనం ద్వారా సోవియట్ యూనియన్ (రష్యా) నుండి ప్రయోగించారు. దేశీయంగా తయారుచేసే ఉపగ్రహాల సామర్థ్యాన్ని పరిశీలించడం, ఉపగ్రహాలు కక్ష్యలో ఉన్నప్పుడు వివిధ పరిశోధనలు నిర్వహించడం, భూ ఉపరితలంలో సిగ్నల్లు తీసుకోవడం మొదలైన ఉద్దేశాలతో భారత తొలి ఉపగ్రహం తయారైంది. ఆర్యభట్ట 1975 ఏప్రిల్ 19 న ప్రయోగించినప్పటి నుండి 1992 ఫిబ్రవరి 11 వరకు అంతరిక్షంలో ఎక్స్రే, ఆస్ట్రానమీ, సోలార్ ఫిజిక్స్, ఎరినమిలకు సంభందించిన పరిశోధనలను విజయవంతంగా నిర్వహించింది. భారత ఉపగ్రహ తయారీ ప్రయోగాలకు పునాదిగా ఉండి ఈ రంగంలో భారత కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తంగా ఏసిన 'ఆర్యభట్ట' ఉపగ్రహం దేశ చరిత్రలో నిలిచి ఉంటుంది.

**డా. జె.వి.ప్రమోద్ కుమార్**
**పైడిమెట్ట, 9490833108.**

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న చైన్స్ స్నాచర్లు అరెస్ట్

## 8 తులాల బంగారు గొలుసులు 30 వేల నగదు స్వాధీనం



**విశాఖపట్నం/ఎంవిపి కాలనీ, (విశాఖ సమాచారమ్):-** ఇటీవల విశాఖ నగరంలో వరుస దొంగతనాలలో చైన్ స్నాచింగ్లకు పాల్పడుతున్న దొంగలను పట్టుకున్నట్లు క్రైమ్స్ ఎసిపి లక్ష్మణరావు పత్రిక సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన శివాజీ పాలెం సాయిబాబా గుడి దగ్గర గుగ్గిలప.శోభారాణి అనే మహిళ తమ ఇంటి ముందు వాకిలి తుడుస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి వైష్ణవి అపార్ట్మెంట్ ఎక్కడ అని వారు అడిగారు, అనంతరం మంచినీళ్లు కావాలని ఆమెను అడగగా ఆమె వెనుతిరిగి వెళ్లే సమయంలో ముద్దాయిలు ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయారని తెలిపారు. అనంతరం ఆమె ఫిర్యాదు చేయగా క్రైమ్స్ డిసిపి శ్రీమతి లతా మాధురి మరియు అడిషనల్ సీపీ క్రైమ్స్ మోహన్ రావు మరియు క్రైమ్స్ ఏసిపి లక్ష్మణరావు ఆదేశాలు మేరకు సీఐ వి చక్రధర్ రావు ఆధ్వర్యంలో ఎస్సై ఎం అప్పలరాజు, ఎస్ రాజు మరియు వారి బృందాలు కలిసి చర్యలు చేపట్టగా శివాజీ పాలెం మద్దిలపాలెం ప్రాంతంలో సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఈనెల 12వ తేదీ శనివారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో రాయల్ పారడైజ్ లాడ్జి వద్ద ముద్దాయిలను పట్టుకుని విచారించగా పలు కేసుల్లో నిందితులని తేలిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విచారణలో భాగంగా ముద్దాయిలైన విజయవాడ ఇబ్రహీంపట్నం కు చెందిన షేక్ ఇమ్రాన్ అలియాస్ షాను వయసు 27 సంవత్సరాలు మరియు నామాల నాగరాజు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ముత్యాల చెరువు గీతా మందిర్ రోడ్డు కొండపల్లి చెందిన వీరి ఇరువురిపై గతంలో పలు కేసులు నమోదయ్యాయని తెలిపారు. నాగరాజు పై 35 పైగా పాత కేసులు ఉన్నాయని అలాగే ఇమ్రాన్ పై 25 పాత కేసులు ఉండగా 16 ఎన్ బి డబ్ల్యూ ఎస్ కేసులు పెండింగ్ ల ఉన్నాయని తెలిపారు. అలాగే ఇటీవల మద్దిలపాలెంలో ఈనెల 15వ తేదీ మంగళవారం నాడు మిరియాల హేమలత అనే మహిళ ఇంటికి ఒక గుర్తు తెలియని వ్యక్తి ఇల్లు అద్దెకు కావాలని వచ్చి ఆమె మెడలో నుంచి ఒక బంగారు గొలుసు చేతి గాజులు లాక్కొని పారిపోయాడని వారు తెలిపారు.వెంటనే ఎంవిపి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి ఈనెల 18వ తేదీ శుక్రవారం సాయంత్రం కెఆర్ఎం కాలనీ చెందిన సిరి పరుపు వెంకటరమణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతడు నేరం అంగీకరించాలని చోరుచేసిన సొత్తును ముత్తూట్ ఫైనాన్స్ నందు రెండు లక్షల ఎనభై వేల ఐదు వందల రూపాయలకు తాకట్టు పెట్టినట్లు తెలియజేశాడు అని, ఆ చోరీ సొత్తును ముత్తూట్ ఫైనాన్స్ నుంచి రికవరీ చేయాల్సి ఉన్నదని అతను వద్ద నుంచి పదివేల రూపాయలు రికవరీ చేశామని తెలిపారు. అదే రోజున ఎంవిపి సెక్టార్ ఎనిమినందు సేవన లలిత అనే 90 సంవత్సరాల మహిళ తన ఇంటి వరండాలో ఒంటరిగా నిద్రించడం గమనించిన గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలో నుంచి రెండు తులాల గొలుసును లాక్కుని పారిపోవడంతో వెంటనే ఎంవిపి క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేయగా ఈనెల 18న శుక్రవారం నాడు రైల్వే న్యూ కాలనీకి చెందిన పిడుగు జగదీష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని వారు తెలిపారు.ఈ కేసులో భాగంగా చోరీ సొత్తును ఫెడరల్ బ్యాంకు నందు 1, లక్షా 29 వేల రూపాయలకు తాకట్టు పెట్టినట్లు తెలుపాడని తెలిపారు. ఆ చోరీ సొత్తును ఫెడరల్ బ్యాంకు నుంచి రికవరీ చేయాల్సి ఉన్నదని ఆయన తెలిపారు. అలాగే మార్చి12వ తేదీన అజిత్ సింగ్ నగర్ లో బైక్ దొంగతనం, 26 న పీఎం పాలెం లో చైన్ , ఏప్రిల్ 10న ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో చైన్, హార్బర్ పిఎస్ పరిధిలో గత సంవత్సరం జూన్ నెల 26వ తేదీన హోండా షైన్ బైక్ దొంగతనం జరిగిన దొంగతనాలలో విజయవాడకు చెందిన నాగరాజు మరియు ఇమ్రాన్ అని వారు వద్ద నుంచి ఎనిమిది తులాల బంగారం 30 వేల నగదు మరియు ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని రిమాండ్కు పంపడమైనదని వారు తెలిపారు. ఈ కేసులో చురుగ్గా పాల్గొన్న సీఐ చక్రధర్ రావు, ఎస్సై ఎం అప్పలరాజు మరియు ఎస్ రాజు, ఏఎస్ఐ డి కిషోర్ బాబు, కానిస్టేబుళ్లు హరి ప్రసాద్, ఎన్ జగత్, కిరణ్, ఎస్ఐ ఏ అప్పలరాజు ,అగస్టీన్, రవి, శేఖర్ లను క్రైమ్స్ డిసిపి, లలితా మాధురి, అడిషనల్ సీపీ మోహన్ రావు క్రైమ్ సీపీ లక్ష్మణరావు అభినందించారు.

# ధరిత్రి దినోత్సవ చిత్రలేఖనం పోటీలు జయప్రదం చేయండి

- మాధవధారలోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం లో పోటీలు
- ఆదివారం ఉదయం 9 గంటలకు చిత్రలేఖనం పోటీలు ప్రారంభం
- డ్రాయింగ్ షీట్ మాత్రమే ఇవ్వడం జరిగుతుంది.
- పివి ముకుందరావు , ఆర్ ఇ ఇ, ఎపి పిసిబి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ధరిత్రి దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న చిత్రలేఖనం పోటీలు జయప్రదం చేయండి అని ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి ముకుందరావు కోరారు. శుక్రవారం ఉదయం ఎపి కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం లో విలేకరులతో మాట్లాడారు. ఏప్రిల్ 20 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు మాధవధార లోని తమ కార్యాలయంలో పోటీలు ప్రారంభం అవుతాయన్నారు. 7 వ తరగతి లోపు వారు జూనియర్స్ గాను, ఇంటర్మీడియట్ లోపు వారు సీనియర్లుగా పరిగణిస్తామన్నారు.ఈ పోటీల్లో పాల్గొనె వారికి డ్రాయింగ్ షీట్ మాత్రమే ఇవ్వడం జరిగుతుందని, పెన్సిల్, ఎరైజర్, కలర్స్ విద్యార్థులు తెచ్చుకోవాలిని కోరారు. పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు, బహుమతులు ఇవ్వడం జరిగుతుందని పేర్కొన్నారు. 2025 ధరిత్రీ దినోత్సవం యొక్క థీమ్ "మన శక్తి, మన గ్రహం". (అవర్ పవర్- అవర్ ప్లానెట్)

ఈ థీమ్ మీద పోటీలు నిర్వహించడం జరిగుతోంది అన్నారు. అదనపు సమాచారం కోసం 8333849955కి సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు.

# మే 14 నుండి శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** జ్ఞానాపురంలోని శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలను మే 14 నుండి 18వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.వి.ఎస్. సురేష్ బాబా తెలియజేశారు గతంలో మే నెల మూడో శని ఆదివారాల్లో రెండురోజుల పాటు ఉత్సవాలు నిర్వహించేవారమని ఈ ఏడాది నుండి భక్తుల సౌకర్యార్థం ఐదు రోజులపాటు వేడుకలు జరపదలిచామని తెలిపారు. మే 14న రాటోత్సవం, చాటింపు, 15,16తేదీల్లో సాంస్కతికోత్సవాలు, 17తొలేళ్లు 18న వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతాయని పేర్కొన్నారు



జాతరోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని ఆలయాన్ని అధునతన విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరిస్తామని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా ఉత్సవాలకు సంబంధించి కావలసిన సామాను కోసం టెండర్లు పిలిచామని చెప్పారు. సేవగరిడి, భక్తిగీతాలాపన, రేలరేలా జానపథం, ఇతరములకు శనివారం, మహా అన్నదానం, వంట సామాను సప్లయర్స్ కోసం 24వ తేదీ, ప్రేములతో బ్యానర్లకు మే 1వ తేదీ ఉదయం ఉదయం 9నుండి 11 గంటల్లోగా షీల్డ్ టెండర్లు ప్రధమ ధరావత్తుతో సమర్పించాలని చెప్పారు.ఉత్సవాలు విజయవంతం కోసం అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ డీవీఎస్ సురేష్ బాబా తెలిపారు.

# గిరిజన గ్రామానికి చెప్పులు పంపిన పవన్



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):-** ఇటీవల డిప్యూటీ సీఎం సందర్శించిన గిరిజన గ్రామమైన డుంబ్రిగుడ మండలంలోని పెదపాడు, కొత్తూరు గ్రామస్తుల అందరికీ పవన్ కళ్యాణ్ కొత్త చెప్పులు పంపిణీ చేయించారు.ఆయన పర్యటనలో గిరిజన మహిళలు చెప్పులు లేకుండా ఎండ లో నడవడం చూసిన పవన్ ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈరోజు 360 జతల చెప్పులు అనుచరులతో పంపించారు.ఇంత చిన్న విషయాలు కూడా పట్టించుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కు గిరిజనులు ధన్యవాదాలు తెలియజేశారు.

# శివాలయ స్థలాన్ని ఆక్రమించిన పూజారి

**అనపర్తి, (విశాఖ సమాచారమ్):-** గుడిని, గుడి స్థలాన్ని కాపు కాయాల్సిన పూజారే శివయ్య స్థలాన్ని కబ్జా చేసి కట్టడాలనునిర్మించుకుని దర్జాగా కొంతకాలం నుంచి అనుభవిస్తూవచ్చాడు. ఆలయ నిర్మాణానికి అడ్డుగా ఉంది ఆ కట్టడాన్నితొలగించవయ్యా మహానుభావా అంటూ గ్రామ పెద్దలు ప్రముఖులు, అభ్యర్థించినప్పటికీ ససే మీరా అంటూ వంటికాలు పై లేచి శాపనార్థాలు పెడుతున్న ఆ పూజారి అక్రమకట్టడాన్ని దేవస్థానం రెవెన్యూ అధికారులు కలిసి తొలగించారు. అనపర్తి మండలం రామవరం గ్రామంలో జీవోద్దరణ చేయాలనే ఆలోచనతో గ్రామస్తులు, నల్లమిల్లిరామకృష్ణారెడ్డి, హైకోర్టు అడ్వకేట్ నల్లమిల్లి శివారెడ్డిలు కలిసిదేవాదాయ ధర్మాదాయ శాఖ తో మాట్లాడి కోటి 52 లక్షలరూపాయలు నిధులు మంజూరు చేయించారు. వందల సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం 12 సెంట్లుభూమిలో ఉంది. నూతనంగా నిర్మించే ఆలయానికి ఉన్నస్థలం సరిపోకపోవడంతో పూజారిగా చెప్పబడుతున్న బాదంపూడి శ్రీనివాస శర్మ ఆక్రమణలో ఉన్న స్థలంఇవ్వాలంటూ అభ్యర్థించిన పట్టించుకోలేదు.సుందరమైన ఆలయాన్ని నిర్మాణం చేయాలని తలంపుతో పూజారి ఇబ్బంది పెడుతున్నా కొంతకాలం ధోరణి వేచి చూచే లోనేనిరీక్షించారు.



మొగుణ్ణి కొట్టి మొగసాల" ఎక్కిన చందంగా దేవాదాయశాఖ ఉన్నతాధికారులు వద్దకువెళ్లి తన నివాసాన్ని గుడినిర్మాణం పేరుతో తీసుకునే ప్రయత్నం చేస్తున్నారంటూభార్య అమ్మాజీ పేరుతో ఫిర్యాదు చేయడం, ఆ ఫిర్యాదు మేరకు దేవస్థానం, రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించడంతో చేసిన కబ్జా, ఆక్రమణలు బయటకువచ్చాయి. అతను కట్టిన అక్రమ కట్టడం పూర్తి ఆక్రమణలో ఉండటంతో పాటు, గ్రామ కంఠంలో నివాసం ఉంటున్నఅతని పెంకుటింట్లో కూడా మూడున్నర అడుగుల శివాలయం స్థలం ఆక్రమించుకుని ఉన్నట్లు తేలింది . దీనితో గ్రామస్తులందరూ స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని ఆశ్రయించి కబ్జా కాబడిన శివాలయ స్థలాన్ని విడిపించాలనిమొర పెట్టుకోవడంతో ఆయన ఆదేశాల మేరకు అధికారులు

ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. సనాతనధర్మాలను, హైందవ సంస్కృతిని కాపాడాల్సిన పూజారే గుడినిర్మాణమే జరగకూడదని కుయుక్తులు పన్నుతున్న శ్రీనివాసశర్మకు తగిన శాస్తి జరిగిందని గ్రామస్తులు బహిరంగంగానే ఆక్రమణలకు కూల్చివేత చెపుకుంటున్నారు. కార్యక్రమంలోతహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇనస్పెక్టర్, శివాలయం ఈవో,ఎస్సై ఎల్ శ్రీను నాయక్, రెవిన్యూ, పోలీస్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎపిఫానియా చర్చిలో గుడ్ ఫ్రైడే ఆరాధన





**పైడిమెట్ట, (విశాఖ సమాచారమ్):-** తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామములో ఎపిఫానియా లూథరన్ సంఘములో మహా శుక్రవారపు పండుగను రెవ.డి. సుధీర్ బాబు ఆధ్వర్యంలో సంఘమంతా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

ఈ సందర్బణ యేసు సిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానం చేసారు.

1) తండ్రి వీరేమి చేయుచున్నారో విరెరుగరు గనుక వీరిని క్షమించుము (లూకా 23:33-38)

2) నీవు నాతో పరదైసున నేడే ఉందువు (లూకా 23:39-43)

3) అమ్మ! ఇదిగో నీ కుమారుడు , ఇదిగో నీ తల్లి (యోహాను 19:25-27)

4) నా దేవా, నా దేవా! నన్నెందుకు చెయ్యి విడిచితివి (మత్తయి 27:45-47)

5) నేను దప్పి గొనుచున్నాను (యోహాను 19:20-29)

6) సమాప్తమైనది (యోహాను 19:28-30)

7) తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను (లూకా 23:44-46)

సంఘ సభ్యులంతా కూడా ఈ మాటలను వింటూ మన పాపముల కొరకు యేసు సిలువ వేయబడెనని యేసు కన్నీళ్లు విడుచుచూ తన ఆత్మను పరలోకపు తండ్రికి అప్పగించెనని అదే శుభ శుక్రవారపు సందేశముగా గుర్తు చేసుకొనెను.

# పారిశ్రామిక భద్రతపై సమీక్ష సమావేశం

## ప్రమాదాల నివారణకు కృషి






**అనకాపల్లి/పరవాడ, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** అనకాపల్లి జిల్లా పారిశ్రామిక ప్రాంతాల్లో, ముఖ్యంగా పరవాడ, అచ్యుతాపురం మరియు రాంబిల్లిలో గల ఫార్మా కంపెనీల్లో జరిగే ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలపై శుక్రవారం సమీక్ష సమావేశం పరవాడ ఎకోనో హెటల్లో నిర్వహించబడింది.ఈ సమావేశంలో జిల్లాలోని 164 ఫార్మా మరియు ఇతర పరిశ్రమలకు చెందిన చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు, డైరెక్టర్లు, ప్లాంట్ నిర్వహణ అధికారులు, భద్రత అధికారులు, హెచ్.ఆర్.మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ క్రిష్ణన్, మరియు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐ. అధ్యక్షత వహించారు. పరిశ్రమల ప్రతినిధులు, భద్రతాధికారులు, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ , "గత ఘటనల నుండి పాఠాలు నేర్చుకొని భవిష్యత్‌లో ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కార్మికుల్లో అవగాహన పెంచేందుకు తగిన శిక్షణ ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా స్పందించే వ్యవస్థలను అభివృద్ధి చేయాలి" అని సూచించారు.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ,"పరిశ్రమలు జిల్లాకు అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పిస్తున్నాయి. భద్రతా ప్రమాణాలను పాటించడం ప్రతి పరిశ్రమ యొక్క బాధ్యత. ప్రమాదాల సమయంలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం స్పందించి ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకం" అని పేర్కొన్నారు.పరవాడ డిఎస్పీ విష్ణు స్వరూప్ మాట్లాడుతూ,ఇటీవల జరిగిన కొన్ని పారిశ్రామిక ప్రమాదాలను విశ్లేషించి వాటి కారణాలను వివరించి భవిష్యత్తులో జరగకుండా ఉండడానికి తగు చర్యలు సూచించారు.ఈ సమావేశంలో జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్ రెడ్డి, బాయిలర్ ఇన్స్పెక్టర్ కె.వీరభద్రరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ.ఈ. పి.వి.ముకుందరావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ ఆర్.వి.రమణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ వి.అభిప్రియ, లేబర్ డిపార్ట్‌మెంట్ ఇంచార్జ్ అధికారి కె.వసంతరావు, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ వి.విష్ణు స్వరూప్, పరవాడ ఇన్స్పెక్టర్ ఆర్. మల్లికార్జున రావు, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ ఎన్.గణేష్, రాంబిల్లి ఇన్స్పెక్టర్ సి.హెచ్. నరసింహారావు, ఎస్సైలు కృష్ణారావు రామారావు మరియు మహాలక్ష్మి, పారిశ్రామిక భద్రతా అధికారులు, స్థానిక పోలీసులు, మరియు పరిశ్రమల సేఫ్టీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో లాడ్జీల మాఫియా

- భక్తుల నుండి అధిక వసూలు
- దేవదాయ శాఖ ఆదాయానికి గండి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):-** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లో గల రెండవ కాశీగా పిలవబడే కుక్కుటేశ్వర స్వామి పుణ్యక్షేత్రం దర్శించుకోవడానికి రాష్ట్రం, దేశంలో నలుమూలల నుంచి లక్షలాదిమంది భక్తులు ఈ క్షేత్ర సందర్శనకు వస్తూ ఉంటారు. అంతేకాకుండా దత్తాత్రేయుని ప్రథమ అవతారమైన శ్రీపాద శ్రీవల్లభ స్వామి దర్శనార్థం భక్తులతో నిత్యం రద్దీగా ఉంటుంది. మరోపక్క శక్తి పీఠాల్లో ఒకటైన పదవ పురోహితిక అమ్మవారి దర్శనార్థం భక్తులతో రద్దీగానే ఉంటుంది. మరో ప్రక్క కుంతి మాధవ్ స్వామి దర్శనార్థానికి కూడా భక్తుల రద్దీతో నిత్యం కిటకిటలాడుతూ ఉంటుంది. ఒకప్పుడైతే పిఠాపురం పట్టణంలో సరైన వసతి గృహాలు లేకపోవడం కారణంగా వచ్చిన యాత్రికులు చాలా ఇబ్బందులు గురవుతుండే వారు. అయితే పట్టణ జనాభా పెరగడం, పట్టణ ఖ్యాతి సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం జరగడం ఒక వంతు అయితే గత ఎన్నికల్లో కొనదెల పవన్ కళ్యాణ్ ఇక్కడ ఎమ్మెల్యేగా నెగటం మాధ్యమాల్లో జోరుగా ప్రసారం జరగడం పట్టణానికి మరింత ఖ్యాతిని తెచ్చిందని చెప్పవచ్చు. శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం ఇక్కడికి వచ్చే యాత్రికుల కోసం అని చుట్టుప్రక్కల ఎటువంటి అనుమతులు లేకుండా గృహాలను లాడ్జిలుగా మార్చి భక్తుల నుండి అధిక మోతాదులో డబ్బులు వసూలు చేయడం పట్ల భక్తులు ఆవేదన గురవుతున్నారు. పట్టణమంతా పుట్టగొడుగుల వందల సంఖ్యలో లాడ్జిలు మాఫియా జరుగుతుందని చెప్పవచ్చు. ఒక ప్రక్క భక్తుల మనోభావాల్ని దెబ్బతీస్తూ, మరో ప్రక్క దేవదయ శాఖ కు రూ లక్షలలో గండి కొడుతున్నారని చెప్పవచ్చు. చాలా లాడ్జిలకు ఏటువంటి పార్కింగ్ గాని, ప్రమాదం జరిగితే అగ్నిమాపక సౌకర్యం లేకపోవడం గమనార్గం. ఇటువంటి లాడ్జిలుకు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ, ప్రభుత్వ ఆదాయాన్ని అడ్డగోలుగా లాడ్జిల ద్వారా దోచేస్తున్న ఈ మాఫియాని అరికట్టవలసిందిగా ప్రభుత్వాన్ని భక్తులు డిమాండ్ చేస్తుంటారు. పవన్ కళ్యాణ్ దృష్టిలో పీటికాపురం ఒక టెంపుల్ టూరిజం అని ప్రకటించినప్పటి నుండి భక్తుల రాక అధికమవడం దీని ద్వారా లాడ్జిల్లా నిర్వహితులు భక్తులనుండి అధిక మోతాదులో వసూల్ ఎక్కువ అయ్యాయనే చెప్పవచ్చు. పవన్ కళ్యాణ్ లాడ్జిల్లా మాఫియా పై దృష్టి పెట్టి అరికట్టే చర్య తీసుకోవాల్సిందిగా భక్తులు కోరడం జరుగుతుంది.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com